ప్రపంచ సాహిత్యం-46



**ODYSSEUS ELYTIS**

# THE AXION ESTI

*Translated and annotated*

**Edmund Keeley and George Savidis**



# WORTHY IT IS

# ఇది విలువైనది

డాక్టర్ లంకా శివరామప్రసాద్

ప్రపంచ సాహిత్యం - 46



ODYSSEUS ELYTIS

# THE AXION ESTI

*Translated and annotated*

**Edmund Keeley and George Savidis**



# WORTHY IT IS
# ఇది విలువైనది.

**Dr. Lanka Siva Rama Prasad**

డాక్టర్ లంకా శివరామప్రసాద్

**Odysseus Elytis's The Axion Esti**

# Worthy it is - ఇది విలువైనది

Translated by

**Dr. Lanka Siva Rama Prasad**

✧✧✧————————————————✧✧✧

October 2017

All rights reserved

Copyright @ 2017

by **Dr. Lanka Siva Rama Prasad**
Head of the Department
Cardiothoracic & Vascular Surgery
**Prathima Institute of Medical Sciences**
Nagunur Road, Karimnagar - 505 417, Telangana.

Published by:

**Dr. Lanka Siva Rama Prasad**
**Srijana Lokam / Writer's Corner**
Prasanthi Hospital
Sivanagar, WARANGAL-506 002,
Telangana, INDIA
Mobile : 8897849442
Email: lankasrprasad@gmail.com

**www.anuvaadham.com**

Price : ₹ **200 $ 4**

Cover Design & Post Script :

**Prakash Pula**

Printed at :

**Vasavi Printers**
J.P.N. Road, Warangal. Ph : 0870-2426364

***This book is presented to...***

ఈ రచనకు ముఖ్య ఆధార గ్రంథం

**Odysseus Elytis 'THE AXION ESTI'**

Translated and annotated

**Edmund Keeley and George Savidis**

# ప్రస్తావన

Odysseus Elytis 1911లో హెరాక్లియాన్, క్రెటె నగరంలో జన్మించాడు. ఏథెన్స్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం చదివినాడు. ఏథెన్స్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం చదివినాడు. 1935 నుంచి అతడి రచనలు ప్రచురితమైనాయి. 1940లో తొలి సంకలనం వచ్చింది. రెండవ ప్రపంచయుద్ధ కాలంలో ఓ దశాబ్దం మినహా అతడు తన రచనలను విరివిగా ప్రచురిస్తూనే వచ్చినాడు. కవిత్వమే కాక వ్యాసాలు, అనువాదాలు, ప్రాచీన నవీన రచయితలవి (Sappho, Rimbaud, Genet, Mayakovsky, Lorca, Ungaretti, Brecht) వ్రాసి ప్రచురించినాడు.

1940-41లో ఇటలీ నియంతలకు వ్యతిరేకంగా యుద్ధంలో పాల్గొన్నాడు. జర్మనీ నాజీల ఆక్రమణ కాలంలో ఒడిస్యూస్ ప్రముఖకవి. Greek Resistance లో ప్రముఖ పాత్ర ఇతడిది. 1948-52 వరకు Paris లో ఉన్నాడు. తరువాత Athens లో నివసించాడు. 1979లో నోబెల్ బహుమతి వచ్చింది.

The Axion Esti - ఇంగ్లీషులోకి అనువదించినవాడు Edmund Keeley ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు ప్రొఫెసర్. బహు గ్రంథ రచయిత, అనువాదకుడు.

George Savidis - సలొనికా (Salonica) విశ్వవిద్యాలయంలో Professor of Modern Greek. అనేక రచనలు, సంపాదకత్వం (Cavafy, Seferis, Sikelianos, Kariotakis) బాధ్యతలు నిర్వర్తించినవాడు.

The Axion Esti - Worthy it is 'విలువైనది' అన్న భావాన్ని ఈ గ్రంథంలో తీసుకోబడింది.

అద్భుతమైన మార్మిక కవిత్వంతో, సరిత్రయలిజపు పోకడలతో పాఠకులను కట్టిపడేసి మరో లోకంలోకి తీసుకుపోయే ఈ అలౌకిక గ్రంథాన్ని పాఠకులు ఆదరిస్తారని విశ్వసిస్తూ...

**- డాక్టర్ లంకా శివరామప్రసాద్**

# విషయసూచిక


1) **Odysseus Elytis (Biodata)** .................................................. 6

2) **The Axion Esti** (స్తోత్రం) ................................................

**I. The Genesis** (ప్రారంభం) .......................................... 12

**II. The Passion** (అభిరుచి) .......................................... 28

**III. The Gloria** (కీర్తి) ................................................. 78

3) **Notes** ........................................................................ 93



# Odysseus Elytis - Biodata

Birth : 2 November 1911, Heraklion, Greece.
Death : 18 March 1996 (aged 84) Athens, Greece.
Occupation : Poet, Romantic Modernism (1930s)
Award : Noble Prize in Literature - 1979.
Works : Poetry

1. Orientations (1939)
2. Sun the first... (1943)
3. An heroic and Funeral Chant (1946)
4. To Axion Esti (It is Worthy) (1959)
5. Six Puls one remorses for the sky (1960)
6. The light tree and the 14th Beauty (1972)
7. The Souvereign Sun (1971)
8. The Trills of Love (1973)
9. Step Poems (1974)
10. Singal Book (1977)
11. Maria Nefeli (1978)

and 6 more poetry collections; 11 prose, essays, 1 Art Book (The room with the pictures) and translations of Sappho, Second Writing and the Apocalypse (1985)



# Odysseus Elytis
# ఒడిసియాస్ ఎలిటిస్
**(2 నవంబర్ 1911 - 18 మార్చి 1996)**

గ్రీకు సాహిత్యంలో Romantic Modernism కు చెందిన ముఖ్య కవులలో ఒకడిగా పేరుపొందిన Odysseus Elytis (Odysseas Elitus) కు 1979లో నోబెల్ బహుమతి లభించింది.

లెస్బాస్ ద్వీపంలోని పారిశ్రామిక కుటుంబానికి (Alepoudelis) చెందిన ఒడిసియాస్ ఎలిటిస్ క్రెటె (Crete) ద్వీపంలోని Heraklion పట్టణంలో జన్మించాడు. Athens విశ్వవిద్యాలయంలో న్యాయవిభాగంలో ఆడిటర్‌గా శిక్షణ పొందినాడు.

1935లో అతడి మొదటి కవిత New Letters జర్నల్‌లో ప్రచురితమైంది. గ్రీకు సాహిత్యంలో 'కొత్త గొంతు'గా అతడి కవిత్వం ప్రశంసలు పొందింది.

1937లో యుద్ధంలో సైనికుడిగా, గ్రీకు International Association of Art Critics లో సభ్యుడిగా, Greek National Radiofoundation లో Programme Director గా, Greek National Theatre లో ఇలా వివిధ హోదాలలో పనిచేసినాడు.

1960లో First State Poetry Prize, 1965లో Order of the Phoenix, 1975లో Doctor Honoris Causa; Honorary Citizenship of the Town of Mytilene; 1979లో Noble Prize అందుకున్నాడు.

The Axion Esti (Worthy it is, It is truly meet) విలువైనది – ఇతడి రచనలలో ప్రముఖ స్థానాన్ని పొందినది. Mikis Theadorakis ఈ రచనకు సంగీతాన్ని సమకూర్చినాడు. గ్రీకులు ఈ పాటను అన్యాయానికి వ్యతిరేకంగా గానం చేస్తారు.

To Axion Esti - ఓ అలౌకికమైన కవిత. డిసెంబర్ 1959లో ఒక దశాబ్ద విరామం తరువాత ప్రచురింపబడిన ఈ దీర్ఘకవిత ఎంతో సంచలనం రేపింది. 1960లో First National Award of Poetry ఈ కవితకు లభించింది. ఇప్పటికి ఏడు ఎడిషన్లు, పదకొండు భాషల్లోకి అనువదించబడింది. (తెలుగు అనువాదం– పన్నెండవది).

ఓ రకంగా ఇది అలౌకిక ఆత్మానుభవం. గ్రీకు దేశపు త్రికాల రాజకీయ, సాంఘిక పరిస్థితులను మార్మికంగా, వేదాంతపరంగా నిర్వచించిన కవిత. Whitman's Song of Myself, Sikelianos' - In prologue of life పోకడలు ఈ కవితలో కానవస్తాయి. స్వకీయ జీవితాంతర్గత విషయాలు, గ్రీకు దేశపు త్రికాల పరిస్థితుల్లోకి వస్తూ పోతూ ఓ మార్మిక భాష, అద్భుత ఉపమాన చిత్రాలతో పాఠకులను ఆశ్చర్యచకితులను చేస్తుంది.

Homer, Heraclitus, Sappho, బైజాంటియన్ hymnographers, Solomos రచనలు, జనరల్ Makriyannis జ్ఞాపకాలు, అల్బేనియా యుద్ధ వాతావరణం, గ్రీకుల ఆచార వ్యవహారాలు ఇవన్నీ 1) The Genesis, 2) The Passion, 3) The Gloria అనే మూడు భాగాలుగా ఈ దీర్ఘ కవిత ప్రచురితమైనది.

ఆధునిక గ్రీకు సాహిత్యంలో Odysseus Elytis (1911-1996); Yiannis Ritsos (1909-1990), C.P. Cavafy (1863-1933), ఇంకా Kostos Kariotakis, Giorgos Seferis లు చేసిన కృషి చిరస్మరణీయం కాగా ఒడిస్సియాస్ ఎలిటిస్ ఇప్పటికీ యువతరాన్ని ప్రభావితం చేస్తున్న కవిగా అజరామర కీర్తి పొందినాడు.

Ellas (Greece); Elpidha (hope), Eleftheria (freedom), Eleni (Beauty & Sensuality) వీటి పదాల కలయికను Elytis గా మార్చుకుని తన పేరుకు సార్థకత చేకూర్చిన కవిగా Odysseus Elytis ధన్యుడైనాడు.

# <u>The Axion Esti</u>

**It is truly right to bless thee O theotokos!
thou the everblessed, and most pure, and
The mother of our god.
Thou the more honourable than the Cherubim
and beyond compare more glorious than the Seraphim
who without corruption gavest birth to God the word
thou the true Theotokos, we magnify thee.**

**All of creation rejoices in thee, O full of grace!
the angles in heaven and the race of men
O sanctified Temple and spirutual paradise!
The glory of virgins of whom god was incarnate
and become a child, our God before the ages
He made the body into a throne
and thy womb more spacious than the heavens
All of the creation rejoices in thee, O full of grace
Glory be to thee!**

# సర్వోన్నతమైన దేవతకు

## Worthy it is

ఓ కన్యామాతా, నిన్ను ఆశీర్వదించుట సత్యసమానం.
నీవు సర్వదా ఆశీర్వదింపబడిన దానివి, అత్యంత స్వచ్ఛమైన
దానివి, మా దేవుని తల్లివి.
ఖెరుబిమ్ దేవదూతలకన్నా గౌరవనీయురాలివి.
సెరాఫిమ్‌ల కన్నా మరింత కీర్తిగల దానివి.
దైవ పదానికి ఎటువంటి మచ్చ లేకుండా జన్మనిచ్చిన మాతవు
నీవు నిజమైన దైవమాతవు,
నిన్ను మేము పొగిడెదము!

సృష్టి అంతా నిన్ను చూసి ఆనందిస్తున్నది, ఓ కరుణామయీ!
స్వర్గంలోని దేవదూతలు, మానవజాతి సమస్తం,
ఓ పవిత్ర దేవాలయమా, ఆత్మల స్వర్గమా,
కన్యల కీర్తి రూపమా! దేవుని రూపం
నీలో శిశువై అవతరించినదే!
అనేక యుగాల క్రితమే దేహాన్ని దేవుడు
సింహాసనంగా మలిచి, నీ గర్భగుడిని స్వర్గం కన్నా
విశాలంగా తీర్చిదిద్దినాడు. సమస్త సృష్టి నిన్ను చూసి
ఆనందిస్తున్నది, ఓ కరుణామయీ! కీర్తి కాంతుల వెలయుము తల్లీ!

**“నా బాల్యం నుంచీ ఎన్నోసార్లు నన్నువి**
**క్రుంగదీస్తూనే ఉన్నవి,**
**కాని, నా ఎదుట నిలబడలేకపోయినవి’**

కీర్తనలు 129:2

**Many a time have they afficted me**
**from my youth;**
**Yet they have not prevailed against me.**

Psalms 129 : 2

# I. ప్రారంభం

## (The Genesis[1])

ఆదియందు అద్భుత కాంతి, ఆ వెలుగులో తొలి ఘడియ
ఇంకా పెదాలు మట్టిని కౌగిలించుకునే
ప్రాపంచిక విషయాలను ప్రయత్నిస్తున్నాయి.
ఆకుపచ్చని రక్తం, బంగరు దుంపలు
భూమిలో, సముద్రంలో; ఎంత గొప్పగా, అద్భుతంగా నిద్రలో ఆమె,
ఇంకా తెల్లబడని నింగి కాంతి వ్యాపించి ఉన్నది.
కారబ్ వృక్షాల క్రింద, నిటారుగా నిలబడ్డ పామ్ చెట్ల కింద,
అక్కడ ఒంటరిగా నేను
బిగ్గరగా రోదిస్తూ
ప్రపంచం ముందు నిలబడ్డాను.
నా ఆత్మ ఎలుగెత్తి పిలిచింది ఓ ప్రతీహారిని, సూచనకారుడిని,
నాకు గుర్తుంది, అప్పుడు నేను చూసాను.
ముగ్గురు నల్లటి స్త్రీలను[2]
తూర్పువేపు చేతులు చాస్తున్నవారిని,
వారి వెనుకలు మెరుస్తున్నవి, వారు తమ వెనుక వదిలిన
మేఘాలు నెమ్మదిగా మాయమవుతున్నవి,
కుడివేపుగా, రకరకాల ఆకృతులున్న చెట్లు
అదుగో సూర్యుడు, అతడి రేఖాంశాలు
సహస్ర కోటి కిరణాలై నాలో సంపూర్ణంగా, పిలుస్తున్నది,
అది వాస్తవంగా నేను, అనేక శతాబ్దాల క్రితం,
అగ్నికీలల మధ్య ఇంకా ఆకుపచ్చదనం ఉన్నదప్పుడు, అప్పటికి
ఇంకా స్వర్గానికి ఇంకా సంబంధాలున్నవి అతడికి.
నా ఊయలపైకి అతడు వంగినట్లు

ఆ స్పర్శ, ఆ అనుభూతి
అతడి స్వరం, జ్ఞాపకంలా వర్తమానం కాగా
అది వృక్షాల గొంతుగా, అలల సవ్వడిగా
‘నీకివ్వబడిన ఆజ్ఞ’ –అన్నాడతడు – ‘ఈ ప్రపంచం’,
ఇది నీ ప్రేవులలో వ్రాయబడి ఉన్నది,
చదువు, శ్రమించు,
పోరాడు!’ –అన్నాడతడు.
‘ఎవరి ఆయుధాలు వాళ్లు చేబట్టండి’ –అన్నాడతడు.
అతడు తన చేతుల్ని చాపినాడు విశాలంగా, ఓ కొత్త దేవుడు
ఆనందాన్ని, బాధను కలిపి సృష్టిస్తున్నట్లు,
మొదట ఏడు పరశువుల్ని[3] బలంతో వంచి,
యుద్ధ దళాలపై అంతెత్తు నుంచిపడవేసినాడు
నేలపైకి,
ఒక పెద్ద తుఫానులో లా
దాని శూన్య బిందువు వద్ద
పక్షి పరిమళంతో
ప్రారంభం మరల!
రక్తం స్వచ్ఛంగా గూడు చేరుకుంటున్నది,
రాక్షస భూతాలు మానవాకృతిని పొందుతున్నవి,
అర్థంకానిదేదో ఆవిర్భవిస్తున్నది.
అప్పుడు నా కుటుంబపు గాలులు కూడా వచ్చి ఉన్నాయి,
పొంగిన బుగ్గలతో బాలురు
వెడల్పుగా, ఆకుపచ్చడి తోకలతో జలకన్యలు– మెర్‌మెయిడ్లలా!
మిగతా వాళ్లు వృద్ధులు, పరిచితులు, ప్రాచీనులు,
శంఖు చర్మపువాళ్లు, బవిరిగడ్డాల వాళ్లు,

వాళ్లు విడదీసారు రెండుగా మేఘాల్ని; వాటిని మళ్లీ నాలుగుగా,
ఇంకా మిగిలిన దానిని ఊది మాయం చేసారు ఉత్తరదిశగా
తరిమి తరిమి, గర్వంగా వెడల్పు పాదాలతో, ఆ మహాబురుజు[4]
జలాలపై నడిచింది.

భూమ్యాకాశాల అంచు మెరిసింది.
ఎంతో చక్కగా, ఎంతో చిక్కగా, దాటలేనట్లుగా!
ఇది తొలి ప్రార్థనాగీతం!

వాస్తవంగా నేనెవరిని? అనేక శతాబ్దాల క్రితం
అగ్ని కీలల మధ్య ఆకుపచ్చదనమింకా ఉన్నపుడు, అది
మానవ హస్త నిర్మితం కానిది.
తన వేళ్లతో దూరపు గీతలను
గీసింది.

కొన్నిసార్లు పదునుగా, సూటిగా ఎత్తుకు
కొన్నిసార్లు దిగువకు, సుతిమెత్తగా
ఒకదానిలోకి మరొకటి.

భూ ఖండాలు, మట్టివాసన
ఆ అనుభూతి నాకర్థమవుతున్నది.
ఎంత వాస్తవమంటే
భూమి నాతో నడిచింది ఎంతో విశ్వాసంతో
రహస్య స్థలాలలో ఎర్రబడుతూ
ప్రతిచోటా చిన్ని పైన్‌వృక్షాల సూదులు
అప్పుడు, ఏ పోటీ లేనప్పుడు
పర్వతాలు, కొండవాలులు,
ఆ తరువాత, విశ్రాంతి తీసుకుంటున్న ఆ హస్తం,
లోయలు, మైదానాలు,

మరల, అకస్మాత్తుగా, గండశిలలు, విశృంఖలమై వంధ్యలై
ఆ బలమైన ప్రచోదనాలు,
అతడొక్కక్షణం ఆగినాడు, విషయాలను సమీక్షించేందుకు
కష్టమైనవి లేదా ఉన్నతమైనవి;
ఒలింపస్, టేగిటస్ జననం.
"నీవు మరణించిన తరువాత కూడా
అవి నిలిచే ఉంటాయి" -అన్నాడతడు.
అతడు శిలల గుండా దారాన్ని గీసినాడు,
భూమి పేవులగుండా నాలుగవ ఫలకాన్ని తెచ్చి
పెద్దపెద్ద వెడల్పాటి మెట్టురాళ్లను వాలుతలం నిండా పరచినాడు.
అక్కడ, ఒంటరిగా, అతడు ఉంచినాడు.
పాలరాతి జలయంత్రాలను,
గాలి మరలను,
చిన్నిచిన్ని గులాబిరంగు పాత్రలను
పొడుగాటి శిఖరాలు పావురాళ్ల గూళ్లతో ఉన్నట్టివాటిని
నాలుగు మూలలున్న సద్గుణాలను అక్కడ ఉంచి
అనుకున్నాడు- 'ఇవి ఒకరి కౌగిలిలో ఇంకొకరుంటే ఎంతో అందం'
విశాలమైన లోతులు ప్రేమతో నిండి ఉండగా ఎంత సుందరం!
పశువులు తమ తలల్ని మృదువుగా దించాయి, లేగదూడలు, గోవులు,
అప్పటికింకా కత్తులు జాడలు తెలియనట్లు,
"శాంతిని భరించడానికి ధైర్యం అవసరం" -అన్నాడతడు.
చుట్టూ తిరుగుతూ తన దోసిళ్లను తెరచి,
స్వర్ణధాన్యాల్ని, ఎర్రకేసరగడ్డి పూలను, నీలిగంట పుష్పాల్ని
అనేక రకాల నేల నక్షత్రాల్ని నాటినాడు,
వాటిని ఒక్కొక్క ఆకుగా కత్తిరించి, వాటి పుట్టుకకు గుర్తుగా,
వాటి ఉన్నతిని, బలాన్ని విశదపరచినాడు.

## ఈ ప్రపంచం

ఈ చిన్ని ప్రపంచం ఎంతో గొప్ప ప్రపంచం!
గాలి లేదా సంగీతాన్ని వినకముందే
ఏదో ఒక మార్గాన్ని ఎన్నుకోడానికి నేను బయటకు వెళ్తున్నాను.
(అంతం లేని ఎర్ర ఇసుక తిన్నెలపైకి ఎక్కుతూ
నా పాదాలతో చరిత్రను తుడిచివేస్తూ)
నేను నా దుప్పట్లతో కుస్తీపట్టాను, దేనికోసం వెదుకుతున్నానా అని,
అమాయకంగా, వణుకుతూ, ద్రాక్షతీగెలా,
లోతుగా, గాయపు మచ్చలులేని ఆకాశపు అటువేపు ముఖంలా
మట్టి మధ్య ఓ చుక్కబొట్టు ఆత్మ
అప్పుడు అతడు మాట్లాడినాడు, సముద్రం ఉద్భవించింది.
నేను దానివేపు నిశితంగా చూసాను, ఆశ్చర్యపోయాను.
దాని మధ్యన అతడు విత్తినాడు చిన్ని ప్రపంచాలను, నా రూపురేఖల్లో
గుర్రాల రాతి విగ్రహాలు, నిక్కపొడిచిన శిరోజాల్తో
ప్రశాంతంగా ఉన్న మట్టి కూజాలు
వెనక్కువాలిన వీపులున్న డాల్ఫిన్లు.
Ios, Sikines, Serifos, Milos[6]
–'ప్రతి పదమూ ఒక స్వాలోపక్షి
వేసవి కాలంలో వసంతాల్ని తెస్తుంది' –అన్నాడతడు.
అసంఖ్యాక ఆలివ్ వృక్షాలు,
వాటి అంగుళిల మధ్యగా కాంతిని వడపోస్తాయి.
అలా అది నీ నిద్రపై మృదువుగా విస్తరిస్తాయి.
అసంఖ్యాక సికాడా కీటకాలు
నీవిక వాటిని అనుభూతి చెందవు
నీ మణికట్టు వద్ద ప్రచోదించే నాడీ స్పందనకన్నా మిక్కిలిగా

అయితే, నీటి కరువు

నీవు అప్పుడు దైవంగా తలచి, దాని స్వరాన్ని అర్థం చేసుకుంటావు

ఒంటరి వృక్షం

దానిక్రింద మందలు లేవు

అలా దానిని స్నేహితుడిగా భావిస్తావు.

దాని విశిష్టమైన పేరు తెలుసుకుంటావు

నీ పాదాల కింద మట్టిని తక్కువగా చేస్తావు.

అలా నీ వేళ్లు పెరిగేందుకు ఖాళీ లేకుండా

లోతుల్లోకి పోకుండా

నింగిలోకి వెడల్పుగా పెరగకుండా

నీ స్వంతంగా అనంతాన్ని చదువుతావు.

ఈ ప్రపంచం

ఈ చిన్ని ప్రపంచం ఎంతో గొప్ప ప్రపంచం.

"ఈ ప్రపంచాన్ని తప్పక దర్శించు, స్వీకరించు"–

అన్నాడతడు– "చూడు! నా నేత్రాలు విత్తిన నేలను!

వర్షంకన్నా వేగంగా పరుగులిడుతున్నవా విత్తనాలు

సహస్ర అహల్యలను మించినవాటిపై

చీకటిలో వేళ్లూనుతున్న నిప్పురవ్వలు, చటుక్కున పడుతున్న జలధారలు

నేను నిశ్శబ్దాన్ని తొలగిస్తున్నాను, ధ్వనుల్ని

బీజాక్షరాల్ని, జోస్యపు స్వర్ణశాఖల్ని అంటుగట్టేందుకు!

తవ్వుగోల ఇంకా నా చేతిలోనే ఉన్నది,

నేను చూసాను పొట్టికాండాల మొక్కలను, వాటి ముఖాల్ని

కొన్ని మొరగడం, కొన్ని నాలుకలను బయటపడేయడం

అక్కడ 'ఆస్పరాగస్, కాలె'[7] ఆకులు.

అక్కడ వంపుల పార్స్లీ

అకాంథస్, డాండెలియాన్
లియాట్రెస్, ఫెన్నెల్-మెంతి శాఖలను
బీజాక్షరాలు, రహస్య సంయుక్తాక్షరాలు వాటితో నా పేరు, గుర్తింపు
-"మంచిది" -అన్నాడతడు- "నీకు తెలుసు ఎలా చదవాలో"-
ఇంకా నేర్చుకుంటావు ఇంకా, ఇంకా,
పనికిరాని పరిజ్ఞానంపై పరిణితి పెంచుకుంటే
ఆరోజు వస్తుందది, నీవు నీ సహాయకుల్ని అదిరిస్తావు
గుర్తుంచుకో;
పడమటిగాలి జెఫిర్ ముష్టియుద్ధ ప్రవీణుడు.
నిశీధి నాశన దానిమ్మ గింజలు.
అగ్నిరగిలే తేలికపాదాల ముద్దులు"-
అతడి మాటలు అదృశ్యమయ్యాయి, పాట్రిడ్జి గువ్వ పరిమళంలా
తొమ్మిదవ గంట శృతిమాధుర్యపు, హృదయపులోతులను నింపుతున్నది.
ఏకీకృత భావనతో నిలిచిన ఇళ్లు
చిన్నగా, నలుచదరంగా
తెల్లటి పాలరంగు వంపులు, నీలి తలుపులు
ద్రాక్షపందిళ్ల క్రింద
గంటలకొద్దీ కాలం గడిపాను
చిన్ని చిన్ని కిచకిచల్తో,
బెకబెకల్తో, కిలకిలలు, దూరపు కుహూకుహూలతో
అక్కడ ఓ కొంగ, అక్కడ పెలికాన్
అదుగో తాబేటి పావురం
అది మల్లార్డ్, అది గుడ్లగూబ
అక్కడ ఉన్నది నల్లి కూడా
అది వాళ్లు అనే వర్జిన్స్ మేర్[8] గొల్లబామ (Praying Mantis)

ఆ తీరం నా తొడల్లా నగ్నంగా సూర్యుడి కాంతిలో
రెండు సముద్రాలు చెరోపక్క
మధ్యన మూడోది, నిమ్మ, నారింజ, బత్తాయిచెట్లు.
వాయువ్యపు గాలి అఖాతాన్ని ఎదుర్కుంటున్నది,
నింగి ఓజోన్ పొరను మారుస్తూ,
దిగువన పత్రాల సముద్రపు నేల
నున్నటి గులకరాళ్లు
పూల చిన్నిచిన్ని రెక్కల చెవులు
అసహనపు లేత శాఖలు, ఇవే వాస్తవం.

## ఈ ప్రపంచం

ఈ చిన్ని ప్రపంచం ఎంతో గొప్ప ప్రపంచం

✧✧✧✧✧

అప్పుడు నాకర్థమయ్యింది సముద్రపు ఘోష, వృక్షాల దీర్ఘ అనంత గుసగుస భాష
నేను చూసాను ఎర్రటి కూజాలు పడవల గట్లపై
చెక్క తలుపుల పక్కన, దగ్గరగా,
నేను పక్కకు  ఒత్తిగిలి పడుకున్న చోటుకు,
ఉత్తరగాలి ధ్వనించింది బిగ్గరగా
నేను చూసాను
నున్నటి రాళ్లలా, అందంగా నగ్నంగా ఉన్న యవ్వనవతుల్ని
తొడల మధ్య మెరిసే నల్లటి మైదానమున్న వాళ్లని,
భుజాల మధ్య వీపుపై ఒత్తుగా, ఏపుగా,
బాగా వినబడే శంఖ ధ్వనుల్ని
తెల్ల సుద్దతో ఉచ్చారణల్ని
వింత పదాలు, అలౌకికమైనవి.

ROES, ESA, ARIMNA

NUS, MIROLTAMITY, YELTIS

పక్షుల, హయాసింథ్ పుష్పాల చిన్ని అరుపుల్ని
లేదా మరోరకపు జులై నెల భాషను,
పదకొండు గంట కొట్టేసరికల్లా
అయిదు నిలువు (ఫాథమ్)ల లోతు.
పెర్చ్, గోబి, సీబ్రీమ్
పెద్దమొప్పలు, పొట్టి తెడ్డుతోకలు
పైకిలేస్తూ, ఎగిసిపడుతూ, నేను కనుక్కున్నాను
స్పాంజిలు, నక్షత్రపు చేపలు,
సన్నటి, నిశ్శబ్దపు ఏనిమోన్లను
ఇంకా ఎగువన, నీటి పెదాలపైన
గులాబి నీత్తగుల్లలు
సగం తెరుచుకున్న ఆల్చిప్పలు, ఆల్గేమొక్కలు
"ప్రశస్తమైన పేర్లు" -అన్నాడతడు-ప్రాచీన ప్రణామాలు.
కాలం చేత రక్షింపబడినవి, సుదూరపు వాయువీనులచేతనూ"-
ఆ చెక్క తలుపుల దగ్గర
నేను పక్కకు ఒత్తిగిలి పడుకున్న చోటున
నా ఛాతీకి ఒత్తుకున్నాను దిండును గట్టిగా
నా కనుల నిండా నిండిన కన్నీళ్లు.
నేను నా ప్రేమ ఆరవనెలలో ఉన్నాను
నా పేవులలో కదలాడింది ఓ విలువైన విత్తనం.
ఈ ప్రపంచం
ఈ చిన్ని ప్రపంచం ఎంతో గొప్ప ప్రపంచం,
"అయితే, నీవు ముందు చూడు ఆ ఎడారి ఒంటరితనం, ఇవ్వు
దానికో అర్థం" -అన్నాడతడు

ఆ ఎడారి ఒంటరితనం నీ హృదయంకన్నా ముందే పోతుంటుంది
మరల నీ హృదయం వెనుక నడుస్తూ ఉంటుంది.
అన్నిటికన్నా ముందు దీని గురించి తెలుసుకో;
'విద్యుల్లతల కింద వేటినైతే రక్షించుకున్నావో
అవే శాశ్వతంగా స్వచ్ఛంగా ఉంటాయి'–
అలలకు చాల ఎగువన అతడు
రాళ్లతో కట్టిన గ్రామాలను నిర్మించాడు.
అక్కడకు సముద్రపు నురగ వచ్చింది ధూళిలా,
నేను చూసాను ఓ బక్కమేక కొండ చీలికలను నాకడాన్ని.
దాని వాలిన నేత్రాల్ని, అభ్రకంలా గట్టిగా ఉన్న శరీరాన్ని!
మిడతల దండు, దాహాలలో జీవించాను నేను గరుకు కీళ్లవేళ్లు
జ్ఞానులు నిర్దేశించనన్ని నిర్దిష్టమైన ఏళ్లు జీవించాన్నేను.
కాగితాలపై, అడుగు కనబడని పుస్తకాలపై తలవాల్చి
సన్నటి తాటిపై దిగువకు దిగుతూ
రాత్రి తరువాత రాత్రి
అత్యంత సునిశితమైన తెల్లదనంకై ఎదురుచూసాను
అతి చిక్కటి నల్లదనంలో, కన్నీళ్లలో ఆశలేవు,
నిరాశ ఆఖరి వలయంలో ఆనందం కొరకు.
సహాయం పంపేందుకు ముహూర్తం నిర్ణయించబడింది
ఆ పనికోసం వర్షాలు గానం చేసాయి.
చిన్ని పేర్లు, నదులు గానం చేసాయి.
నేను పిచ్చిగా పరిగెత్తాను.
కొండ వాలులపై 'టెరెబింత్'లను తెంపుతూ,
నా అరచేతుల్నుంచి మిర్టిల్ సుగంధాలు కరిచే గాలికి వ్యాపించాయి.
'అదే స్వచ్ఛత' – అన్నాడతడు– 'అదే
కొండవాలుల్లో ఉన్నదే నీ పేవుల్లోనూ ఉన్నది!–

అతడు తన చేతుల్ని బారజాపినాడు, బాగా అనుభవమున్న
దేవుడు మట్టిని, దైవత్వాన్ని కలిపినట్లు,
శిఖరాలు ఎర్రగా కాలేంత వరకూ కాల్చినాడతడు.
ఆకుపచ్చని గడ్డిని మేకుల్తో దిగగొట్టినాడు.
ఎవరూ కొరకని గడ్డితో నింపినాడు లోయల్ని.
మింట్, లవెండర్, వెర్బెనా
గొర్రెల అడుగుజాడలు చిన్నవి,
అక్కడక్కడా, మరింకెక్కడైనా, ఎత్తుల్నుంచి జారిపడుతూ
తేలికైన వెండిదారాలు, చక్కని బాలిక శిరోజాలు నేను చూసాను,
కోరుకున్నాను, స్త్రీ స్పర్శను
'స్వచ్ఛత' -అంటే స్త్రీ' అన్నాడతడు.
ఎంతో నిరీక్షణతో, విరహంతో శరీరాన్ని కౌగిలించుకున్నాను
దంతాలతో దంతాల్ని ముద్దాడి, ఒకరిలో ఒకరు
తుఫాను ఆటుపోట్లు
ఒక శిఖరాగ్రంలా నేను చొచ్చుకునిపోయాక
గాలి కొండగుహల్లోకి దూసుకుపోయింది.
తెల్లటి పాదరక్షల ప్రతిధ్వనిలా
గార్ చేప నీటి ఉపరితలం అడుగున ఈదుతూ పోయింది.
ఎగువన, కొండగుట్ట పాదంగా, సూర్యుడు కొమ్ముల తలగా,
నేను చూసాను ఆ గొప్ప గొర్రె గాలిలో కొండ ఎక్కడాన్ని
అదే నేను. అనేక శతాబ్దాల క్రితం
అగ్ని కీలల మధ్య ఆకుపచ్చదనాన్ని, ఇంకా స్వర్గంతో సంబంధాలు
ఉన్నపుడు గుసగుసలాడింది, నేను అడిగినప్పుడు-
-'ఏది మంచి? ఏది చెడు?'-
-"ఒక ముఖ్యాంశం ఒక ముఖ్యాంశం
దానిమీద నీవు కనుగొంటావు సమతుల్యత, ఉనికి

దాని తరువాత అంతా గందరగోళం, చీకటి.
దానికి ముందు దేవదూతల ఘోష,
ఒక ముఖ్యాంశం, ఒక ముఖ్యాంశం
దానిమీద నీవు అనంతంగా వృద్ధి చెందుతావు
లేకుంటే, ఇక ముందే దేని ఉనికీ ఉండదు”-
తూచే త్రాసు చేతులు నా చేతుల్ని బారజాపినాయి.
వెలుగును, సహజాతాన్ని సమతూకంగా ఉంచుతున్నట్లు-ఇవే
ఈ ప్రపంచం.
ఈ చిన్ని ప్రపంచం ఎంతో గొప్ప ప్రపంచం.

ఎందుకంటే ఘడియలు రోజుల్లా గడిచిపోయాయి
వెడల్పాటి ఊదారంగు పత్రాలు పరచిన వనగడియారం పై
నేను కాలసూచికనయ్యాను.
మంగళ బుధ గురు వారం
జూన్ జులై ఆగష్టు మాసం
నా సంపూర్ణ వదనాన్ని ఉప్పునీళ్లతో కొట్టాల్సిన
అవసరం కనిపించింది. ఆడపిల్లలు, పురుగులు
ఇంద్రధనుస్సు మెరుపులు సుదూరంగా,
“ఇదంతా అమాయకత్వపు కాలం
లేగదూడ, లేత ఆకుపచ్చ శాఖలు
అవసరానికి చాలా ముందుండే కాలం” అన్నాడతడు.
అలా అని అతడు తన వేళ్లతో ప్రమాదాన్ని కదిపాడు.
శిఖరాగ్రాన నల్లటి కనుబొమను నిలిపాడు
ఏదో తెలియని చోటు నుంచి తెచ్చిన భాస్వరాన్ని కుమ్మరించాడు.

"ఇలా అయితే నీవు చూస్తావని" -అన్నాడతడు.
నీ దేహంలోనే
పోటాషియం మాంగనీస్ రక్తనాళాలు
సున్నంతో పెళుసైన
అనాది ప్రేమ శకలాలను'-
నా హృదయం గజగజా వణికింది.
అది నాలోని తొలి దారు సవ్వడి
రాత్రి వేసిన ఊళ
బహుశా ఏదో సమీపిస్తున్నట్లు,
ఎవరో హత్య చేసినప్పటి రక్తం
ఊర్ధ్వలోకానికి తిరిగివెళ్తున్నట్లు
దూరంగా, నా ఆత్మ అంచుకు దూరంగా
నేను చూసాను రహస్యంగా వెళ్లడం.
ఎత్తైన వ్యవసాయ దీపగృహాలు, కొండశిఖరాలపై,
దుర్భేధ్యమైన కోటలు, భూతాల మధ్య సెయింట్‌మేరీ నా[10] ధృవతార
ఇంకా దూరంగా, అలలకు అతీతంగా
ఆలివ్ వనాలు ఆవరించిన అఖాతంపైన[11]
అతడిని చూసానని అనిపించింది నాకాక్షణాన
తన రక్తాన్ని నాకు ధారపోసి దేహాన్నిచ్చినవాడతడు
యోగుల కంటక మార్గాన నడుస్తున్న ఊర్ధ్వగామి[12]
ఇంకోసారి
ఇంకోసారి
'యెరా'[13] జలాలను అతడి వేళ్లు స్పృశించడాన్ని,
అయిదు గ్రామాలు కాంతివంతం కావడాన్ని,
పాపడాస్, ప్లాకడాస్, పాలియొకిపాస్
స్కొపెలాస్, మెస్సొగ్రాస్
వారసత్వం, అధికారం నా వంశానిది

‘అయితే ఇప్పుడు’ -అన్నాడతడు - ‘నీ మరో ముఖం
ఆ వెలుగును స్వీకరించేందుకు ఎదగాలి’-
నా మనసు చూసేందుకు చాలా ముందే
ఓ అగ్నిజ్వాల, లేదా ఓ గోరీ ఆకృతి సూచన
ఎవరూ చూడలేని దానివేపు తిరిగాడు అతడు
వంగి తన చేతుల్ని ముందుకు జాపి
ఈ భూమిపై గొప్ప శూన్యాల్ని నిర్మించాడు
మానవుడి దేహంలోనూ,
వస్తున్న శిశువులో మృత్యు శూన్యతను,
సరైన న్యాయంలో హత్య శూన్యతను,
సరైన లోటు పూడ్చడంలో త్యాగశూన్యతను,
ఇతరులకు సాయపడే బాధ్యతలో ఆత్మశూన్యతను,
రాత్రిని, ప్రాచీన చంద్రుడిలో
ఊదారంగును, ప్రాక్ స్మృతుల
రంపంతో కోసి చూసినాడు.
వదిలేసిన గాలిమరల శిధిలాలలో, నిందారహిత అశుద్ధ గంధాలలో
నాలో వాటికో స్థానాన్ని నిలిపాడు.
ముఖాల కొలతలను మార్చి, కొత్త పద్ధతులతో బరువులను పంచినాడు.
నా కఠిన శరీరమనే లంగరును మనుష్యుల మధ్య విసిరినాడు.
అక్కడ మరింకే శబ్దమూ లేదు
మృత్యుఘోష, రోదనలు, విలాపాలు తప్ప
తిరగబడిన ముఖాలపై చీలికల చారికలు.
ఉనికిని కోల్పోయిన ఏ తెగకు వారసుడిని నేను?
ఎప్పటికి తెలిసేను?
ఇతరుల అభిప్రాయం
గాజు పలక అంచులా ఏటవాలుగా
నన్ను సన్నగా కోసినట్లు, తిన్నగా,

నేను గృహాల్లోకి చూసాను స్పష్టంగా, ఏ గోడలూ లేనట్లు
వృద్ధ స్త్రీలు అటుగా వెళ్లారు, చేతుల్లో నూనె దీపాల్తో
వాళ్ల నుదుటిపై, పైకప్పులపై ముడతల గీతలు,
ఇంకా ఇతర యువకులు, గడ్డాలు మీసాలతో, నడుముకు పటకాలు
నిశ్శబ్దం
రెండు వేళ్లు పిడిపై
శతాబ్దాలు ఇప్పటికి.
'చూడు' -అన్నాడతడు. 'ఇంకా ఉన్నారు'-
'నీవు లేక వాళ్లు లేరు
వాళ్లు లేక నీవూ లేవు'
'చూసావా' -అన్నాడతడు- వాళ్లున్నారు చూసావా
తప్పకుండా నీవు కలవాలి వాళ్లను
నీ చిత్రం తుడిచి వేయబడకుండా ఉండాలంటే,
ఉన్నదున్నట్లుగా ఉండాలంటే,
ఎందుకంటే ఎంతోమంది తొడుక్కున్నారు నల్లచొక్కాలు[14]
మిగతావాళ్లు మాట్లాడ్తారు ముళ్లపంది భాషలో
పచ్చిమాంసం తినేవాళ్లు, నీటిని కలుషితం చేసేవాళ్లు
రొట్టెను భయపెట్టేవాళ్లు, సీసపు ముఖాలవాళ్లు, కొత్త గద్దలు,
గుంపులు, సమూహాలు, కూడళ్ల మూలల వద్ద, టెట్రాక్టైస్[15] వద్ద!
'నీవు నిజంగా వాళ్ల కెదురు వెళ్లదలుచుకుంటే' -అన్నాడతడు
'నీ జీవితం మలుపు తిరుగుతుంది, నీవు నాయకుడివవుతావు' -అన్నాడతడు.
'ఎవరి ఆయుధం వాళ్లు చేబూనితే' -అన్నాడతడు.
నేనే అతడు. అనేక శతాబ్దాల క్రితం
అగ్నికీలల మధ్య ఆకుపచ్చదనం ఇంకా ఉన్నపుడు, స్వర్గంతో
సంబంధం నాలో ప్రవేశించింది.
నేను నేనయ్యింది అప్పుడే

ఉదయం మూడు గంటలకు

పూరిగుడిసెలపైన, సుదూరంగా

తొలి కోడి కూసింది

ఒక సెకను కాలం పాటు నేను చూసాను, నిట్టనిలువు స్తంభాలను[16]
శక్తివంతమైన క్రూరమృగాలను స్తంభాలపైనున్న ఫలకాలపై,
మానవులు దివ్యజ్ఞానాన్ని తీసుకురావడాన్ని,
సూర్యుడు తన వదనాన్ని దాల్చినాడు, ప్రధాన దేవదూత
నా కుడిపక్కనే శాశ్వతంగా ఉండగా,

ఇది అప్పుడు ఈ ప్రపంచం
ఈ చిన్ని ప్రపంచం ఎంతో గొప్ప ప్రపంచం!

✧✧✧✧✧

# II. అభిరుచి

## (The Passion)

### 1

ఇక్కడ నేను,
చిన్ని కొరాయి, ఎగియన్ ద్వీపాల కోసం సృష్టించబడినానా?
చెంగు చెంగున ఎగిరే లేళ్ల ప్రేమికుడిగా,
ఆలివ్ ఆకుల రహస్యాలను శోధించే విద్యార్థిగా,
సూర్యకిరణ దాహార్తుడిగా, మిడతల దండు నాశకుడిగా,
ఇక్కడ నేను, ముఖాముఖీ
క్రూరుల కృష్ణవర్ణ అంగీలుగా (నల్ల చొక్కాలు)[18]
సంవత్సరాల ఖాళీ కడుపులు
వేడిమికి, తమ పిల్లల్ని ఖాళీచేసి గర్భస్రావమైనట్లు
వాయువుల మూలకాలు విడుదలై, ఉరుములు, పిడుగులు
పర్వతాల్ని బద్దలు కొట్టినట్లు,
అమాయకుల అంతిమ గమ్యం ఒంటరితనం కాగా
నీవు అగాధాల్లో నిలబడినావు.
ఈ అగాధాలలో తెరచాను నా దోసిళ్లను.
ఈ అగాధాలలో ఖాళీ చేసాను నా చేతులను,
నేనే సంపదలనూ చూడలేదు, ఇంకే సంపదలనూ వినలేదు
పరుగులు తీసే శీతల జలధారలను మినహా,
దానిమ్మపళ్లు లేదా జెఫిర్-పశ్చిమగాలులు లేదా ముద్దులు
'ఎవరి ఆయుధాన్ని వాళ్లు చేబూనండి' -అన్నాను నేను.
అగాధాలలో నేను దానిమ్మ పండును విప్పుతాను
అగాధాలకు పశ్చిమగాలిని కాపలావాడిగా నియమిస్తాను.
నా విరహంతో పవిత్రీకరించబడిన ముద్దులను విడుదల చేస్తాను.
వాయువులు విడుదల చేస్తాయి మూలకాలను,
ఉరుములు, పిడుగులు బద్దలు కొడ్తాయి పర్వతాలను
అమాయకుల అంతిమగమ్యం, నీవు నాకు గమ్యం.

## 2

వారు ఇచ్చారు గ్రీకు భాషను నాకు;
హోమర్ తీరాల నడయాడమన్నారు నా ఇంటిలో,
ఆ తీరాల నడిచాను నేను ఆ భాష సాయంతో.
ఆకుపచ్చ రాగి రంగు బ్రీమ్ చేపలు, పక్షులు వాలే కొమ్మలు,
వాయు ఘాతాలకు వడలిన క్రియలు,
నీలిజలాల నడయాడే ఆకుపచ్చ సముద్ర ప్రవాహాలు,
అన్నీ నా పేవుల్లో కాంతులీనడం చూసాను నేను
స్పాంజి, జెల్లి చేపలు
సైరన్ల తొలి మధుర పదాలతో
గులాబీ శంకువులు వాటి తొలి నలుపు కంపనాలతో
నా ఆందోళన అంతాతొలి కృష్ణకంపనాలు,
మూడు దానిమ్మ కాయలు, క్విన్స్ ఫలాలు
కృష్ణవర్ణ దేవతలు, మేనమామలు, సోదరులు,
మహా కుంభాలలో నూనె నింపుతున్నారు
పరిమళ భరిత లోయల శ్వాసల్ని పీల్చుకుంటున్నారు
ఓసియర్ రెల్లుగడ్డి, టెరెబింత్ నూనెవృక్షాలు
చీపురు, అల్లపు వేళ్లు
ఫించ్ పిచ్చుకల, పాటల పిట్టల తొలి కిచకిచలు
మధుర సామగానాలు నిన్ను స్తుతిస్తూ స్తోత్రాలు.
నా ఇష్టమంతా నిన్ను కీర్తిస్తూ స్తోత్రగానం చేయడమే.
అక్కడ లారెల్, పామ్ వృక్షాలు, ఆకులు
అగరు ధూమాల పాత్రలు, పరిమళ ద్రవ్యాలు,
కత్తులను, తుపాకులను ఆశీర్వదిస్తూ,
నేలమీద పరచిన ద్రాక్షతీగెల అల్లికల పీటలు
వేల్చిన లేగదూడ మాంసపు సువాసన, ఈస్టర్ గుడ్లు పగిలిన ధ్వని[19] నివేదన
'క్రీస్తు లేచినాడు' 'Christ is risen'[20]
గ్రీకుల నినాదంతో పాటు తొలి యుద్ధతుపాకీ గర్జన

రహస్యప్రేమలు కీర్తనల తొలి పదాలతో పాటుగా[21]
నా ఇష్టమంతా కీర్తనల తొలి పదాలపైన!
నా ఇష్టమంతా కీర్తనల తొలి పదాలపైన,

...............

**ⓐ**

నా నోరింకా మట్టిలో ఉండగానే, నీకు పేరునిచ్చింది-
రోజీ, ఇప్పుడే పుట్టిన పుత్రికా, మడతలు పడిన తొలి మంచుబిందువా-
అప్పటి నుంచి, తొలి ఉదయసంధ్యలో, నీకై రూపుదాల్చినది
అధరాల వరుస, శిరోజాల పొగ
నీకు మాట్లాడడం నేర్పింది, నీకు L, Y లనిచ్చింది[22]
దోషరహితమైన వాయు అంగలు.
ఆ క్షణం నుంచి, నాలో తెరచుకున్నది
ఏదో తెలియని జైలు, నలుపు తెలుపు నీడల పక్షులు
గాలిలో రెపరెపలాడ్తున్న గులాబి, నా అనుభూతి
ఆ రక్తం, కన్నీళు నీవి.
ఆ అనంత కష్టాలు, భయంకర భీభత్సాలు, అద్భుతాలు
నీదే ఆకర్షణ, నీదే ఆ సౌందర్యం.

వృక్షాల అరణ్యపు గాలులు, అనాది యుద్ధ నృత్యాలు
కత్తుల ఈటెల విన్యాసాలు; నేను విన్నాను.
నీవు స్వచ్ఛమైన జీవితం గురించి ప్రకటించిన మార్మిక ఆజ్ఞలను
హరిత నక్షత్రాల ప్రకాశాన్ని నిండిన పదాలను,
అగాధంపై ఊయలలూగుతూ నేను చూసాను, తెలుసుకున్నాను.
-"నీ భయంకరమైన కత్తి అంచు పదును"-

✧✧✧✧✧

# ప్రథమ పాఠం

## రణరంగం వేపు కవాతు
## (The March Towards the Front)

సెయింట్ జాన్ రోజు పగటి వెలుగులో, పవిత్ర అవతార దినం (Epiphany) మరుసటినాడు, ముందుకు పొమ్మని వచ్చాయి మాకు ఆజ్ఞలు. అక్కడ నీకు సెలవుదినాలు, పనిదినాలంటూ ఉండవు. ఆర్టాన్లు (Artans) అప్పటి వరకు ఆక్రమించుకుని ఉన్న రేఖను దాటిపోవాలి. కిమారా (Khimara)[25] నుంచి టెపెలెని (Tepeleni) వరకు. కారణమేమిటంటే వాళ్లు తొలిదినం నుంచి పోరాడుతూనే ఉన్నారు, విరామం లేకుండా, ఇప్పటికి మిగిలింది సగం మందే, వాళ్లూ ఇంక ఎంతోకాలం నిలువలేరు.

పంద్రెండు రోజులయ్యింది మేమిక్కడకు వచ్చి. ఈ గ్రామాలకు ఇప్పుడిప్పుడే మా చెవులు అలవాటు పడ్తున్నాయి నేలపగుళ్ల మధురశబ్దాలకు; కుక్కల మొరుగుళ్లు, చర్చిగంటల చప్పుళ్లు వీటిలో అంతరార్థం గ్రహించ గలుగుతున్నామిప్పుడిప్పుడే. అవి చెబుతున్నాయి– 'మీరు మీ సుపరిచిత ధ్వని వేపు వెళ్లిపొండి' –అని. ఒకే ఒక ధ్వని మాకు తెలిసింది. ఫిరంగిమోత, నెమ్మదిగా, భీకరంగా మెషిన్‌గన్ చప్పుడు – పొడిగా, వేగంగా.

రాత్రి తరువాత రాత్రి మేము కదుల్తున్నాము ఎక్కడా ఆగకుండా ఒకరి వెనుక ఒకరు, గుడ్డివాళ్లలా– బురదలో దిగబడ్డ పాదాలను లాక్కుంటూ, ఒక్కోసారి మోకాళ్లలోతు. ఎందుకంటే దారి పొడుగూతా వర్షమే; మాలోపలా కురుస్తోంది వాన. కాసేపు విశ్రాంతికని ఆగినప్పుడు కూడా, ఒక్క మాటాపలుకూ లేదు. ముఖాలు గంభీరంగా–స్మశాన నిశ్శబ్దం. మా దగ్గరున్న ఎండు ద్రాక్షలను పంచుకుంటూ, పైన్ చిదుగుల మంట వెలుగులో, ఒక్కోసారి అవకాశం దొరికినప్పుడు, మా దుస్తుల్ని విప్పేసి, రక్తం వచ్చేంతవరకూ తల గోక్కోవడం, పిచ్చిగా, పచ్చిగా, వళ్లంతా ఎందుకంటే పేలు చెవుల్ని దాటిపోయాయి. అలసట కన్నా ఎక్కువ అలా చేయడం. ఇంతలో ఓ ఈల వినిపిస్తుంది కదిలిపొమ్మని, గుంపు జంతువుల్లా గబగబా సర్దుకుని పగటి వెలుతురు రాకముందే ముందుకు

పోవడం, లేకుంటే విమానపు దాడికి దొరికిపోవడం తథ్యం. ఎందుకంటే దేవుడికి లక్ష్యాలు, గురి, విషయాలు వీటిపై పట్టింపు ఉండదు కదా! అందుకని వెలుతురు వచ్చే సమయానికి ప్రతిరోజూ వెలుతురు వస్తుంది.

అప్పుడు, లోయల్లో, ఇరుకు సందుల్లో దాక్కుని మేం బరువున్న వేపు ఒత్తిగిలి, కలలు రాకుండా జాగ్రత్తపడతాము. పక్షులకు మమ్మల్ని చూసి పిచ్చెక్కే కోపం వస్తుంది, ఎందుకంటే వాటి పాటల్ని మేం పట్టించుకోవడం లేదని. అంతేకాక ప్రకృతిని మేం అనాకారిగా మారుస్తున్నామనేమో. ఏ కారణం లేకుండా! మేమూ వ్యవసాయదారులమే కాకపోతే వేరే రకం! గొడ్డళ్లు, పనిముట్లు మోసుకుంటూ వాటిని తగలెట్ట!

పన్నెండు రోజులయ్యింది, ఈ గ్రామాల్లోకి వచ్చి. గంటలకొద్దీ అద్దాల్లోకి మా ముఖాల్ని చూసీ, చూసి, చివరకు పాత రూపాలకు అలవాటు పడేసరికి, పైపెదవికీ, నిద్ర నిండి ఉబ్బిన బుగ్గనూ పోల్చుకునేసరికి, వాళ్లు చెబుతారు 'మేం అక్కడి నుంచి కదిలి ముందుకుపోవాలని. రెండో రాత్రికల్లా మేం అనుకుంటాం మేం మారిపోతున్నామని, మూడోరాత్రి. అలా నాలుగో రాత్రి వచ్చేసరికి మేం మునుపటివాళ్లం కాదని నిర్ధారితమవుతుంది. ఒక్కటి మాత్రం ఖచ్చితంగా తెలుస్తుంది మా సమూహంలో తరాలు, యుగాల నాటి దేహాలున్నాయని, అన్నీ కలిసి యుద్ధ కవాతు చేస్తున్నాయని; కొన్ని ఇప్పటివి, కొన్ని ప్రాచీన కాలం నాటివి. తెల్లటి గడ్డం పెరిగిమరీ. అలనాటి కొండదొరలు కోపంతో బుసగొడ్తున్నట్లు, తలకు పట్టీలు మొండి పూజారులు, 97, 12 యుద్ధాల నాటి సార్జెంట్లు, గంభీర వదనం గలవాళ్లు గండ్రగొడ్డళ్లను తిప్పుతూ వాళ్లు. బైజాంటెన్ సరిహద్దు రక్షకదళం రకరకాల గదల్తో, వాళ్ల డాలులనిండా ఇంకా అంటిపెట్టుకుని ఉంది టుర్క్, బల్లర్‌ల రక్తం. ఇలా అందరూ కలిసి ఉన్నా, ఎవరూ మాట్లాడరు, మూలగరు. లెక్కించని సంవత్సరాలు, కొండ అంచుల్ని పాకుతూ లోయల్ని దాటుతూ, ఇంకే ఆలోచనలూ లేకుండా, ఏం మాట్లాడకుండా; జనం మళ్లీ మళ్లీ కష్టనష్టాలు అనుభవించాక చెడు అలవాటయ్యాక దానికే విధి, ప్రాప్తం అనుకుని సమాధానపడినట్లు, మేం రాత్రి తరువాత రాత్రి ముందుకు పోయాము ఆ ప్లేగు వేపు, దానినే మేము పొగమంచు అనో మేఘాలనో అనుకుంటూ– బురదలో దిగబడ్డ కాళ్లను బలవంతంగా లాక్కుంటూ, చెమటలు

కక్కుకుంటూ, ఒక్కోసారి మోకాళ్లలోతు బురద. ఎందుకంటే దారి పొడుగూతా వర్షమే, మాలోపలా కురుస్తున్నది వాన.

మేం దగ్గరకు వచ్చాము, అక్కడ సెలవు దినాలు, పని దినాలంటూ ఉండవు, రోగులూ– ఆరోగ్యవంతులంటూ ఉండరు. పేదా గొప్పా తేడా లేదు. మాకిప్పుడు తెలుసు. ఎందుకంటే ముందున్న దారి, కొండల కావల తుఫానులా, పెరుగుతూనే ఉన్నది. చివరకు మేం ఎలాగూ ఫిరంగుల మోతను వింటాము. నెమ్మదిగా, భీకరంగా, మెషిన్‌గన్ల మోతను పొడిగా, వేగంగా! అంతేకాక నెమ్మది నెమ్మదిగా ఓ ప్రదర్శనలోలా పోతున్నారు గాయపడ్డవాళ్లు; వైద్యసిబ్బంది, వాళ్ల చేతులకు రెడ్‌క్రాస్ పట్టీలు; ఉమ్మివేస్తూ, స్ట్రెచర్‌లను దింపుతున్నారు. వాళ్లు కళ్లు సిగరెట్లకై వెదుకుతున్నాయి. ఎప్పుడైతే మేం ఎటుపోతున్నామో చెప్పామో, వాళ్లు తమ తలల్ని కదిలిస్తూ రక్తం, భీభత్సాల కథల్ని వినిపించడం మొదలెడ్తున్నారు. కాని మేం, విన్నది రాత్రిపూట గర్జించే గొంతులను మాత్రమే కదా, అవి లోలోతుల్లోంచి ఉబికిన నిప్పురవ్వలు, కణికల్తో నిండి కాల్చివేస్తాయి. oi, oi, mana mou,[26] ఓయి, ఓయి మానా, మొయు' – ఒక్కోసారి, చాలా తక్కువగా, గడ్డకట్టుకుంటున్న శ్వాస, గురగుర, లేదా గురకలా, తెలిసినవాళ్లంటారు అది చావు గురక, మృత్యుశబ్దమని, the rattle of Death.

కొద్దిసార్లు వాళ్లవాళ్లతో పాటు ఖైదీలను ఈడ్చుకుపోతుంటారు. కొన్ని గంటల ముందే వాళ్లు పట్టుబడినారు మా పెట్రోలు దళాల ఆకస్మిక దాడులకు. వాళ్ల నుంచి ఒకటే ద్రాక్షసారాయి వాసన, వాళ్ల జేబుల్నిండా చాక్‌లెట్లు, కాన్లనిండా ఆహారపదార్థాలు. మా దగ్గర ఏమీలేవు... మా వెనక వంతెనలు మూసుకున్నాయి. ఉన్న కంచరగాడిదలు మంచులో, బురదలో ఎటూ వెళ్లలేక అసహాయస్థితిలో ఉన్నాయి.

చివరకు ఆ క్షణం రానేవచ్చింది. మేం చూసాము దట్టంగా పొగ పైకెగయడం, అక్కడక్కడా, దూరంగా, భూమ్యాకాశాల అంచువద్ద తొలి ఎర్రటి ప్రకాశవంతమైన మెరుపులు, మంటలు.

✧✧✧✧✧

## b

నేను పసిబాలుడినే అయినా వందలాది ఏళ్ల గొంతుల్ని తెలుసుకున్నాను
అడివిగుండెలో చెట్లు విరుచుకుపడే క్షణాలు కాదు,
మనిషి నడిచిన కొండలలో శునకపు ఆర్తరవాలు.
దిగువ ఇళ్లనుంచి పొగలు, మిగతా ప్రపంచపు కల్లోలాలు
ఆఖరి శ్వాసపీలుస్తున్న వాళ్ల వర్ణించనలవి కాని చూపులు.

గాలిలో ఎగుర్తూ చిన్ని కొంగ చేసే అరుపులు కాదు
వర్షంలా పడే నిశ్శబ్దం కాదు, కూరగాయాల గొణుగుడు కాదు
గొంతు బిగుసుకుపోయి మాటరాని జంతువుల ఆర్తనాదాలు
కన్యనేత్రాల కింద కృష్ణ వలయాలు, రెండు వరుసలు,
స్మశాన మైదానాలు, మహిళల వస్త్రాలు.

తలుపు తట్టిన చప్పుడు, తలుపు తీసేసరికి, ఎవరూ లేరు
కనీసం శిరోజాల మంచుకాంతి పైనున్న హస్తమూ కనిపించదు
ఎన్నో ఏళ్లు వేచి ఉన్నాన్నేను, ప్రశాంతత నాకివ్వబడలేదు.
నా సోదరులతో పంచుకునేప్పుడు, నాకివ్వబడింది తక్కువభాగం
గులకరాళ్లు కూర్చిన కళ్లెం, జీను, మరియు పాము వంపు దారులు.

## III

సంపదలను నీవేనాడూ ఇవ్వలేదు
పలు ఖండాల తెగలచే అస్తమానం అణచబడినాను,
వారిచే కీర్తించబడినాను కూడా,
ఉత్తరం ప్రసాదించింది ద్రాక్షను
దక్షిణాన మొక్కజొన్న చెవులు
గాలి వీచే దిశలను కొల్లగొట్టి
దైవదూషణ సంపాదన మార్గంగా
చెట్ల శ్రమను రెండుసార్లు, మూడుసార్లు దోచి
నేను ఏమీలేను.
సూర్యుడి ముళ్లలో మెరిసే హీథర్ పొదను
అనుభూతి మాత్రమే.
కత్తిరించని గడ్డంపై పడిన నీటిచుక్క
నా గరుకు బుగ్గను కఠిన శిలకు ఆనించి
యుగయుగాలుగా
రేపటి దిగులు మీద నిద్రపోయాను,
రైఫిల్ మీద పడుకున్న సైనికుడిలా!
రాత్రి ప్రసాదించే సౌభాగ్య సంపదలను
ముని తన దేవుడి కోసం వెదికినట్లు వెదికాను.
నా చెమట నుంచి వాళ్లొక వజ్రాన్ని రూపొందించి
దొంగచాటుగా చోటు మార్చినారు
నా నేత్రపు కన్యతో దానిని.
నా ఆనందాన్ని తూనికవేసి, దానిలో లోపం ఉందని
కాళ్లకింద కీటకాన్ని నలిపినట్లు నలిపివేసారు.
నా భీభత్స చిత్రాన్ని
బరువైన గొడ్డలితో చితగ్గొట్టి, మరతో రంధ్రాలు చేసారు.
పదునైన ఉలి గాయాలు చేసారు, నా శిలను.

కాలం ఆరగించిన పదార్థంలా, నా ముఖంపైన జోస్యం
స్పష్టాతి స్పష్టమవుతున్నది.
భయపడు! మృతుల ఆగ్రహానికి భయపడు!
భయపడు! శిలల విగ్రహాలకు భయపడు!

## IV

నేను నా దినాల్ని కలిపాను కాని, నిన్ను కనుగొనలేదు.
ఇక్కడా, ఎక్కడా, నా చేతిని పట్టుకుని నడిపించడం,
శిఖరాల హోరులోనూ, తారలపై నా గందరగోళంలోనూ,
ఇతరులు జ్ఞానాన్ని, మరికొందరు అధికారాన్ని,
చీకటిచారలు శ్రమతో కూడినవి,
వాళ్ల ఒడిలిన వదనాలపై,
చిన్నిచిన్ని ముసుగులు సంతోషం, దుఖాలపై
నేను కాదు – నేను ఒంటరిగా ముసుగు ధరించలేను
నా వెనుక ఆనందాన్ని, దుఃఖాన్ని విసుర్తాను.
ఉధృతంగా విడుస్తాను అధికారాన్ని, జ్ఞానాన్ని.
నా వెనకనే.
నేను నా దినాల్ని కలిపాను కాని ఒంటరినైనాను.
ఇతరులడిగారు– ఎందుకు? అతడు కూడా బతకాలి కదా
పూలకుండీలున్న ఇంటిలో, శ్వేత వధువుతో
గుర్రాలు ఎర్రవి, నల్లవి; నాలో రగిలింది
ఇతరుల కొరకు ఓ మొండి కోరిక; శ్వేత హెలెన్‌లకోసం!
మరో హెలెన్ కోసం వేదన, మార్మిక మగతనం,
ఎక్కడ నుంచి వాళ్లు నన్ను ఆపగలరు? కనిపించకుండా, నేను
ఉరుకుల్తో స్వారీ చేసాను పొలాలపై వాన కురిపిస్తూ
ఇంకా పాతిపెట్టబడని మృతుల రక్తాన్ని పొందాలని, స్వంతం
చేసుకోవాలని; ఇతరులడిగారు– ఎందుకు? అతడికీ తెలియాలి

కదా ఇతరుల కన్నులలో జీవం ఉండాలని,

నేను చూడలేదు ఎవరి నేత్రాలనూ, కాని ఎదుర్కొన్నాను
నేను కౌగిలించుకున్న శూన్యంలో కన్నీళ్లను.

నేను భరిస్తున్న ప్రశాంతతలో ఉరుముల పిడుగుల తుఫానులకు
నేను నా దినాల్ని కలిపాను, కాని, నిన్ను నేను కనుగొనలేదు.

నా ఆయుధాలను చేతబట్టి, ఒంటరిగా బయటకు నడిచాను
శిఖరాల హోరులోకి, తారలపై నా గందరగోళంలోకి!

✧✧✧✧✧

## (c)

ఒంటరిగానే నా దుఃఖాన్ని నియంత్రించుకున్నాను.
ఒంటరిగానే నేను వదిలేసిన 'మే' నెలలో ఆవాసమేర్పర్చుకున్నాను.
ఒంటరిగానే పరిమళాలను వెదజల్లాను,
తుఫానులు రాని స్వర్ణ దినాలలో,
పూలకు పసుపు పులిమాను, కొండలలో మందలను దింపాను.
ఎడారి ఒంటరితనంలోకి ఎరుపును దూసాను!
నేనన్నాను: గాయపడిన అరుపుకన్నా లోతుగా ఉండదులే కత్తిపోటు
నేనన్నాను: రక్తంకన్నా అన్యాయమేమీ పూజనీయం కాదులే!
భూకంపాల హస్తం, కరువుకాటకాల హస్తం
శత్రువుల, బంధువుల హస్తాలు
ఆగ్రహం చెంది, ధ్వంసమై, నిస్త్రాణలై, నిర్మూలించబడి
ఒకసారి, రెండుసార్లు, మూడుసార్లు, మరల మరల
మోసగింపబడి; నేను మైదానాల్లో ఒంటరిగా ఉండిపోయాను
తుఫానులలో కొట్టుమిట్టాడి, కోటలలో ఒంటరినై,
నేనిచ్చే ఈ సందేశాన్ని నేనే సహించాను, ఒంటరిగా!

ఒంటరిగానే నేను మృత్యువును నిరుత్సాహ పరిచాను
ఒంటరిగానే కాలాన్ని శిలాదంతాలతో కరిచాను
ఒంటరిగానే దీర్ఘ ప్రయాణానికి సంసిద్ధమయ్యాను.
ఆకాశాల గుండా ప్రవహించిన బాకా పిలుపులా
మహాశత్రువు, ఉక్కులోహం, మోసం నా శక్తులుగా,
ధూళిమేఘం, అస్త్రశస్త్రాలపై నడిచి ఉండేవాడినే!
నేనన్నాను: నేను శీతల జల ఖడ్గంతోనే పోటీపడతాను.

నేనన్నాను: నేను మరకలు లేని మనసుతోనే దెబ్బ కొడతాను!
భూకంపాలు రానీ, కరువు కాటకాలు రానీ,
శత్రువులు, బంధువులు రానీ,
నేనున్నచోటునే నేను నిలబడతాను. నా శక్తులతోనే,
ఆత్మధైర్యాన్ని, బలాన్ని పెంపొందించుకుంటాను.
ఒకసారి, రెండుసార్లు, మూడుసార్లు, మరల మరల
నేను నా గృహాలను జ్ఞాపకాలపై నిర్మిస్తాను, ఒంటరిగానే!
దివ్యవర్చస్సు వలయాన్ని తీసుకుని నాకు
కిరీటంగా అమర్చుకున్నాను, ఒంటరిగానే!
నేను పండించిన గోధుమలను నేనే కోసాను, ఒంటరిగానే!

✧✧✧✧✧

# ద్వితీయ పాఠం

## కంచరగాడిదలను నడిపేవాళ్లు

## (The Mule Drivers)

ఆరోజుల్లో, చిట్టచివరికి, మూడు పూర్తి వారాల తరువాత... మొట్టమొదటిసారిగా కంచరగాడిదలను నడిపేవాళ్లు మా నేలపై అడుగుపెట్టారు. వాళ్లు తాము దాటి వచ్చిన అనేక పట్టణాలు, గ్రామాల గురించి మాతో ముచ్చటించారు- Delvimo, Saint Saranda Koritsa[28], వాళ్లు తమతో తెచ్చుకున్న ఉప్పుచేపల్ని (Salt herring), బిస్కట్లు[29] ఆవురావురని ఆరగించి మరల ప్రయాణానికి సిద్ధమైనారు. ఎందుకంటే వాళ్లకు ఈ కొండ గాలుల తీవ్రతను చూసి భయమేసి ఉంటుంది, లేదా, మా ఎండిపోయిన ముఖాల మీద నల్లగడ్డాల్ని చూసాక!

వాళ్లలో ఒకడి దగ్గర పాత దినపత్రికలు కనిపించాయి మాకు. ఆశ్చర్యానందాలతో ఎగబడి మరీ చదివాం మేము. అప్పటికే కొన్ని పుకార్లు అలజడి చేస్తున్నాయి- ఎలా వాళ్లు రాజధాని నగరంలో ఉత్సవాలు జరుపుకుంటున్నారో, ఎలా వాళ్లు యుద్ధం నుంచి తిరిగి వచ్చిన వాళ్లను తమ భుజాలపై మోస్తూ ఊరేగింపులు జరుపుతున్నారో, Prevesa, Arta ల నుంచి వచ్చిన సైనికులు వాళ్లు, ప్రజల గౌరవాభిమానాలకు పులకించిపోతున్నారు. గుడి గంటలు రోజల్లా విరామం లేకుండా మోగుతూనే ఉన్నాయి. సాయంకాలం థియేటర్ల వద్ద పాటలు, నృత్యాలు, యుద్ధంలో వారు చేసిన సాహసకృత్యాల ప్రదర్శనలు, ప్రేక్షకుల చప్పట్లు, కేరింతలు, కోలాహలం.

మా మధ్య అంతులేని నిశ్శబ్దం. ఎందుకంటే మా ఆత్మలు భయంకరంగా గట్టిపడిపోయాయి, నెలల తరబడి ఆ ఒంటరితనానికి అలవాటు పడి, ఎవరూ చెప్పకుండానే! సంవత్సరాలు మిగిల్చిన జ్ఞాపకాలు మాలో నిలిచిపోయాయి. ఒకసారి సార్జంటు జొయిస్[30] అన్నాడు, కన్నీళ్లు కళ్లనిండా నిండినప్పుడు, చిగురు

దుస్తుల్ని పక్కకు నెడుతూ, అయిదువేళ్ల సంజ్ఞను[31] చూపిస్తూ ఆ మాట. మిగతా వాళ్లం ఒక్కమాటా మాట్లాడలేదు. మా కనులు మాత్రం కృతజ్ఞతను వ్యక్తపరిచాయి.

అప్పుడు లెఫ్టెరిస్ (Leftteris)[33], సిగరెట్టును చేతిలో దొర్లించుకుంటూ దూరంగా ఉన్నవాడు, అసహాయతను, విశ్వంలోని పూర్తి అసహాయతను తన భుజాలపై మోస్తున్నట్లున్నవాడు ఇటువేపు తిరిగి అన్నాడు– 'సార్జంట్, ఆ విషయం గురించి ఆగ్రహం ఎందుకు? వాళ్ల బతుకులకు ఉప్పుచేప, బిస్కట్లు రాసిపెట్టి ఉంటే వాళ్లకవి లభిస్తాయి. మిగతావాళ్లకు అంతులేని కాగితాల వ్రాత రాసిపెట్టి ఉంటే అది వాళ్లకు లభిస్తుంది. మెత్తటి పరుపులూ అంతే, వాటిని అదుపులో ఉంచుకోగలిగితే అవి లభిస్తాయి. నేనొక విషయం చెబుతాను అనుమతిస్తే– 'తనలోని చీకటితో కుస్తీ పట్టేవాడు ఏదో ఒకనాడు సూర్యుడి వెలుగులో నిలబడగలుగుతాడు'– అప్పుడు జాయిస్ (Zois) అన్నాడు– "అయితే నీవనుకుంటున్నావా, నాకు భార్యా సంపదలు పొలాలు, కష్టాలు, సమస్యలు లేవు కాబట్టి ఈ ఎడారి ఒంటరితనాన్ని గమనిస్తూ బతుకుతున్నానని?"– లెఫ్టెరిస్ (Lefteris) సమాధానమిచ్చాడు– 'సార్జంట్– తాను ప్రేమించని విషయాలకు అతడు భయపడతాడు ఎవడైనా, ఎందుకంటే అవన్నీ ఎప్పుడో కోల్పోయాడు గనుక, వాటికి నీవు అంత అంటిపెట్టుకుని ఉందామనుకున్నా! కాని హృదయగత విషయాలను కోల్పోలేవు; దిగులు చెందవద్దు, అలానే పనిచేస్తుంది ఈ ఒంటరితనం. ఇప్పుడో ఎప్పుడో వాటిని కనుక్కోవాల్సిన వాళ్లు వాటిని కనుక్కుంటారు!" – అప్పుడు జోయిస్ (Zois) అన్నాడు– "నీ ఉద్దేశంలో వాటిని ఎవరు కనుగొంటారు?" – లెఫ్టరిస్ జవాబిచ్చాడు నెమ్మదిగా తన వేలితో చూపిస్తూ– "నీవూ, నేను, సోదరా! ఇంకెవరైనా కావచ్చు. మనల్ని వింటున్న క్షణం ఎన్నిక చేసినవారు".

అప్పుడే మేం విన్నాం, గాలిలో ప్రచండమైన ఈల శబ్దం, మండుతున్న అగ్నిగోళం మావేపు రావడం. అందరం ఒక్కుమ్మడి నేలపై పడి మట్టికరిచాం, బొక్కబోర్లా ముళ్లపొదలపై ముఖాల్ని ఆనించి, ఎందుకంటే మాకిప్పటికే తెలుసు,

హృదయపూర్వకంగా, కనిపించని గుర్తులు, మా చెవులు గుర్తుపడతాయి ముందస్తుగానే ఖచ్చితంగా ఎక్కడ అగ్ని భూమికి నెర్రెలు చేస్తుందో, నెర్రెల నుంచి దుమ్మూ ధూళి పొగలు గక్కుతాయో. ఆ అగ్ని పెద్ద ప్రమాదాన్ని కలిగించలేదు, కొన్ని గాడిదలు వెనక కాళ్లపై లేచాయి, మిగతావి పారిపోయాయి. పొగ తగ్గేసరికి గాడిదలను తోలుకు వచ్చినవాళ్లు వాటి వెంబడి పరిగెత్తుతూ అదుపులోకి తెచ్చుకోడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు వింత వింత సంజ్ఞలు చేస్తూ వాళ్ల ముఖాలు పాలిపోయాయి, వాళ్ల చూపులన్నీ ఎప్పుడు గాడిదల మీద నుంచి ఉప్పుచేప, బిస్కట్లు తీసి ఆవురావురమని ఆరగించి మరల ప్రయాణానికి సిద్ధమై పోవాలన్నట్లున్నాయి. ఎందుకంటే వాళ్లకు ఈ కొండ గాలుల తీవ్రతను చూసి భయమేసి ఉంటుంది. లేదా మా ఎండిపోయిన ముఖాల మీద నల్లగడ్డాల్ని చూసాక!

✧✧✧✧✧

## d

ఒంటరి స్వాలో విహంగం, ఖరీదైన వసంత సంరంభం
దానికోసం సూర్యుడు శ్రమించక తప్పదు
వేలాదిమంది చక్రాల దగ్గర చెమటోడ్చాలి.
బతికున్నవాళ్లు తమ రుధిరాన్ని ధారపోయాలి.

దేవా! ఓ మహా నిర్మాతా! నన్ను నిర్మించావు పర్వతాల్లా!
దేవా! ఓ మహాశిల్పీ! నన్ను సముద్రంలో బిగించావు.
ఇంద్రజాలికులు 'మే'దేహాన్ని మోసుకుపోయారు.
వాళ్లు దానిని సముద్రగర్భంలో పూడ్చిపెట్టారు.
ఓ లోతైన బావిలో పడవేసి మూసివేసారు.
దాని వాసన చీకటిని, అగాధాలను కమ్ముకున్నది.

దేవా! ఓ మహా నిర్మాతా! ఈస్టర్ లిలాక్‌ల మధ్య నీవు ఉన్నావు.
దేవా! ఓ మహాశిల్పీ![33] నీవు ఆఘ్రాణించావు పునర్జీవనాన్ని.

చీకటి గర్భంలో గిలగిలలాడుతున్న ఇంద్రియకణంలా
జ్ఞాపకమనే భయంకర కీటకం నేలను చీల్చుకుని వచ్చింది
ఆకలిగొన్న సాలీడులా వెలుగును కొరికింది.
తీరాలు మెరిసేలా, సముద్రం ప్రకాశవంతమయ్యేలా!

దేవా, ఓ మహా నిర్మాతా! నీవు సముద్రతీరాలతో వడ్డాణమైనావు.
దేవా, ఓ మహాశిల్పీ! నన్ను పర్వతాలపై కనుగొన్నావు.

# V

పర్వతాలలో, కొండలలో నా పునాదులు
కొండలను, పర్వతాలను భుజాలపై మోసుకుపోతున్న ప్రజలు
ఈ కొండలపై జ్ఞాపకాలు రగుల్తున్నాయి
మంటలారిపోని పొదలా
నా ప్రజల జ్ఞాపకాలు, వాళ్లంటారు Pindos[34],
వాళ్లంటారు Athos అని. కాలం అల్లకల్లోలమై
దినాల కాళ్లు పట్టుకు వేలాడదీస్తున్నది.[35]
పరాజితుల ఎముకలు శబ్దం చేస్తూ ఖాళీ అవుతున్నవి
ఎవరు, ఎలా, ఎప్పుడు అఖాతంపైకెక్కారు?
ఎన్ని, ఎవరివి, ఏవి ఆ అసంఖ్యాక సైన్యాలు?
ఆకాశపు ముఖం తిరిగింది శత్రువులు చాలాదూరం వెళ్లిపోయారు.
నా ప్రజల జ్ఞాపకాలు, వాళ్లంటారు Pindos, వాళ్లంటారు Athos అని.
నిన్ను, నీకొక్కడికే తెలుసు వాడి చీలమండను చూసి వాడెవడో
నీవొక్కడివే మాట్లాడగలవు కోసురాతి అంచులా,
అది నీవే సాధుసంతుల రూపాలకు పదును నిచ్చేది.
నీవు పునర్జీవన లిలాక్ పూలను లాక్కువచ్చేది;
శాశ్వత జలాల అంచు వద్దకు!
నీవు నా మనస్సును స్పృశించు, అది వసంత శిశువును గాయపరుస్తుంది
నీవు నా చేతిని శిక్షించు, అది చీకటిలో తెల్లబడ్తుంది.
నీవు అగ్నిలో నడుస్తావు కాంతిని చేరేందుకు.
నీవు ప్రకాశవంతమైన జ్వాలలో నడుస్తావు,
మంచు శిఖరాల అగ్రాలను అధిష్ఠించేందుకు.
అయితే ఏమిటా పర్వతాలు? వాటిపై ఎవరు ఎందుకున్నారు?
నా పునాదులు పర్వతాలు
ప్రజలు పర్వతాలను భుజాలపై మోసుకుపోతున్నారు.
ఈ పర్వతాలపై జ్ఞాపకాలు రగుల్తున్నాయి
మంటలారిపోని పొదలా!

## VI

మేఘాల, తరంగాల కవి నిద్రపోతున్నాడు నాలో!
అతడి చీకటి పెదాలు ఎల్లప్పుడూ నిలిచేను తుఫాను చనుమొనలపైనే!
అతడి ఆత్మ ఎల్లప్పుడూ పర్వతాల కాళ్లను
తన్నుతున్న సముద్రంలోనే!
థ్రేస్ నుంచి వీస్తున్న ఉత్తరపు గాలి, ఓక్ వృక్షాలను పెల్లగిస్తున్నది
చిన్ని పడవ అగ్రాన్ని చుట్టి వస్తున్నది
అకస్మాత్తుగా తలకిందులై మాయమైనది.
మరల కనిపిస్తున్నది ఎగువన మబ్బుల మధ్యన,
ఆ ఆవలి వేపు లోతుల వేపు,
సముద్రపు నాచు లంగరుకు అంటుకున్నది
దుఃఖిస్తున్న సాధువుల గడ్డాలకు కూడా!
ముఖం చుట్టూరా అందమైన కిరణాలు
సముద్రపు కాంతివలయాన్ని ప్రకంపింపచేస్తున్నవి.
ఉపవాస దీక్షలో ఉన్న వృద్ధులు వారి ఖాళీ నేత్రాలనటు మరలించారు.
స్త్రీలు తమ నల్లటి నీడలతో
మచ్చలేని తెల్లదనానికి దుస్తులు తొడుగుతున్నారు.
నేనూ వాళ్లతో ఉన్నాను, నా చేతుల్ని కదుపుతూ
మేఘాల, తరంగాల కవీ!
వారితో పాటు నేనూ నా కుంచెను
రంగుల కలశంలోకి ముంచి
పడవ బయట భాగానికి, కొత్తవి,
బంగారు, కృష్ణవర్ణాల చిత్రాలు!
సెయింట్ కనారిస్[36], మాకు నీడవు హితుడివికా!
సెయింట్ మియవొలిస్, మాకు నీడవు స్నేహితుడివికా!
సెయింట్ మాంటో, మాకు నీడవు, మిత్రుడివికా!

## VII

వాళ్లు వచ్చారు.
'స్నేహితుల్లా' దుస్తులు కప్పుకుని,
లెక్కలేనన్ని సార్లు, నా శత్రువులు,
అనాది నేలను తొక్కుకుంటూ
కాని, ఆ నేల వారి పాదాలతో కలవలేదు.
వాళ్లు తెచ్చారు,
ఒక జ్ఞానిని, ఒక నిర్మాతను, ఒక వాస్తు శాస్త్రజ్ఞుడిని
అక్షరాల, సంఖ్యల పుస్తకాలను
లొంగుబాటు, అధికారాలను సూచించేవాటిని,
అనాది కాంతిని అణచివేయడానికి,
కాని ఆ కాంతి, వాళ్ల పైకప్పుతో కలవలేదు.
కనీసం ఓ తేనెటీగ కూడా ఆ స్వర్ణక్రీడలో పాలుపంచుకోలేదు.
పశ్చిమగాలి జెఫిర్ కూడా వాళ్ల తెల్లదుస్తులను ఉబ్బించలేదు.
శిఖరాలపైన, లోయలలోన, రేవు పట్టణాలలో
వాళ్లు ఎదిగారు, నిర్మించారు
గొప్ప గొప్ప కోటలను, రాచభవనాలను,
మహా దారు నిర్మిత నౌకలు, పడవలను,
లాభాన్ని సముపార్జించే న్యాయాలను
అనాది గణితాలకు కలిపినారు
కాని వాళ్ల లెక్కలు అనాది కొలతలు, ఆలోచనలతో మిళితం కాలేదు.
వారి ఆత్మలలోకి ఏ దేవుడి పదముద్రా చొరబడలేదు.
ఏ దేవకన్య వీక్షణము[37] వారి సంభాషణను ఆపలేదు.
వాళ్లు వచ్చారు.
స్నేహితుల్లా దుస్తులు కప్పుకుని,
లెక్కలేనన్ని సార్లు నా శత్రువులు.
అనాది బహుమతుల్ని మోసుకుంటూ
ఆ బహుమతులేమిటో కాదు
ఇనుపలోహం, అగ్నిజ్వాలలు మాత్రమే.
ఎదురుచూస్తున్న వేళ్లకు ఆయుధాలు ఇనుము, అగ్ని
ఆ ఆయుధాలు ఇనుపలోహం అగ్నిజ్వాలలు.

## VIII

వాళ్లు వచ్చారు
స్వర్ణదారాలతో
ఉత్తరదిక్కు పక్షులతో, తూర్పుదిక్కు జంతువులతో[38]
నా దేహాన్ని రెండుగా చీల్చారు.
నా కాలేయం కోసం పోట్లాడుకున్నారు చివరకు.
వాళ్లు వెళ్లిపోయారు.
'త్యాగాల పొగ వాళ్లది' –అన్నారు వాళ్లు.
'కీర్తి ధూమం మాది'
ఆమెన్! తథాస్తు!
గతం నుంచి వెలువడిన ప్రతిధ్వని
మనం విన్నాం, మనం తెలుసుకున్నాం.
మనకు ఆ ప్రతిధ్వని తెలుసు, మరొక్కసారి
మనం పొడిగొంతుకలతో గానం చేసాం!
మనది, మనది రక్తలోహం
ముమ్మార్లు పోతపోసిన మోసం
మనది కంచుయుగంపై మెరసిన కాంతి
ఆఖరి ఘడియ వరకు పళ్లు బిగబట్టిన భ్రాంతి.
ఎర, కనబడని వల
నాలుగు కాళ్లమీద పాకేది మనం.
చీకటిలో రహస్య ప్రమాణం మనది
అనుభూతిలేని చూపులు
ఏ రకమైన నష్టపరిహారం లేనిది
సోదరులారా! వాళ్లు మోసం చేసారు!

‘త్యాగాల పొగ వాళ్లది’ –అన్నారు వాళ్లు.

‘కీర్తి ధూమం మనది’

ఆమెన్! తథాస్తు!

కాని, నీవు, అమాయకుడి నోరు, స్వర్గద్వారం
నీ మాటతో వెలిగిస్తావు తారాదీపం,
నా చేతిలో ఉన్న దానిని!
మనం భవిష్యత్తులో చూస్తాం పొగ గొప్పతనాన్ని
నీ శ్వాస ఆదుకునే దానిని,
దాని శక్తిని, దాని కీర్తిని!

e

తారాదీప కాంతిలో నేను వెళ్లాను స్వర్గాలలోకి,
ఎలా, మైదానాల మంచులో, ప్రపంచపు ఏకైక తీరం వెంబడి,
నా ఆత్మను కనుగొనగలనా, నాలుగు ఆకుల కన్నీటి చుక్కను?

దుఃఖిస్తున్న మిర్టిల్, నిద్రతో వెండిగా మెరుస్తున్నది,
నా ముఖాన విరజిమ్మినది, నేను ఊదుతూ ఒంటరిగా వెళ్తాను
నా ఆత్మను ఎలా కనుగొనగలను, ఓ నాలుగు ఆకుల అశ్రు బిందువా!

కాంతికిరణ నాయకుడా, పడకగదుల మాంత్రికుడా!
భవిష్యత్తు తెలిసిన దేశదిమ్మరీ, నాతో మాట్లాడు!
నా ఆత్మనెలా కనుగొనగలను, ఓ నాలుగు రేకల కన్నీటి చుక్కా!

యుగాల నుంచీ దుఃఖిస్తున్నారు నా బాలికలు,
తుపాకులు మోస్తున్నారు బాలురు, ఏమీ తెలియనివారు,
నా ఆత్మనెలా కనుగొనగలను, చతుష్పత్ర బాష్ప బిందువా?

వంద చేతులతో రాత్రుళ్లు కదిలిస్తాయి నా పేవులను,
అంతరిక్షం గుండా, ఈ బాధ కాల్చివేస్తున్నది
నా ఆత్మనెలా కనుగొనగలను, నాలుగు రేకల కన్నీటి చుక్కా!

తారాదీపపు కాంతిలో నేను వెళ్లాను స్వర్గాలలోకి,
మైదానాల మంచులో, ప్రపంచపు ఏకైక తీరం వెంబడి,
నా ఆత్మనెలా కనుగొనగలను, ఓ నాలుగు ఆకుల కన్నీటి చుక్కా!

# తృతీయ పాఠం

## మహా దండయాత్ర
## (The Great Sally[39])

ఆ రోజుల్లో పిల్లలు రహస్య సమావేశాలు ఏర్పాటు చేసి నిర్ణయించేవారు ఎందుకంటే రాజధాని నుంచి వస్తున్న వార్తలు రోజు రోజుకు మరింత చెడ్డగా ఉండడం వలన, వీధుల్లోకి, కూడళ్లలోకి వెళ్లడమొక్కటే మార్గంగా కనిపించింది. అరచేతిలో పట్టేంత స్థలం ఉంది వాళ్లు విప్పిన చొక్కాల అడుగున; నల్లటి వెంద్రుకలు, సూర్యుడి చిన్ని శిలువ – వసంతానికి శక్తి, ఊపు ఉండేదక్కడే!

అది దేశం ఎదిగిన రోజుకు దగ్గరగా ఉన్న రోజు కనుక వాళ్లు అదే రోజును ఆకస్మిక దండయాత్రకు నిర్ణయించారు. వాళ్లు అందుకే సూర్యుడి చూపులో, అందరికీ కనబడేలా, ఎటువంటి భయం లేకుండా పై నుంచి క్రింది వరకు ఓ జెండాలా, యువకులు ఉబ్బిన పాదాలతో[40], వాటిని 'బమ్స్' అని పిలుస్తారు కదా. ఎందరో మగవాళ్లు, ఎందరో మహిళలను అనుసరిస్తూ, గాయపడిన వాళ్లు కట్లతో, బ్యాండేజీలతో, కర్రలు, క్రచెస్ సాయంతో అకస్మాత్తుగా నీవు గమనిస్తావు వాళ్ల ముఖాలలో కొద్దిగంటలలో అనేక రోజులు గడిచిపోయిన వైనాన్ని.

మిగతావాళ్లు, ఆ అగౌరవాన్ని గురించి విని, చాలా కలవరపడినారు. వాళ్ల వాళ్ల సామాను, సరంజామా మూడింతలు తలకెత్తుకుని వీధుల్లోకి, కూడళ్లలోకి వచ్చేసారు. ఓ గజం అగ్ని వాళ్ల లోహాల కింద, నల్లటి తుపాకులు, సూర్యుడి కరకు దంతాలు, – ఏ లేత కొమ్మా, పూలగుత్తీ ఒక కన్నీటిబొట్టు రాల్చలేదు. ఎటునుంచి దెబ్బ తగుల్తుందో తెలీక, వాళ్ల కళ్లు నిరాశతో, తెగింపుతో మూతలు పడ్డాయి. వసంతము వాళ్లను దాటి ముందుకు మున్ముందుకు పోయింది. ఇంకెక్కడా వేరే దారి లేనట్లు, ఇది తప్ప, వాళ్లకు వాళ్లే నిశ్శబ్దంగా ఈ దారిని ఎన్నుకున్నట్లు, దూరంగా చూపులు నిలిపి, నిరాశ అంచుకు ఆవల, ప్రశాంతత ఉన్న చోటుకు, వారి గమ్యం ఉన్నదనుకుని– ఈ యువకులు ఉబ్బు పాదాలతో– వాటిని 'బమ్స్' అని పిలుస్తారు. పురుషులు, స్త్రీలు, గాయపడినవాళ్లు కట్లు, బ్యాండేజీలతో, కర్రలు, క్రచెస్‌తో.

అలా ఎన్నో రోజులు గడిచాయి ఆ కొద్ది గంటల్లో. క్రూర జంతువులు మట్టుబెట్టాయి సమూహాల్ని, కొందరిని బంధించాయి. ఆ మరుసటి రోజు ముప్పై మందిని నిలబెట్టారు గోడకు ఎదరుగా!

**f**

అర్థమయ్యే న్యాయ సూర్యుడు, నీవు, కీర్తిగల మిర్టిల్!
వద్దు, నిన్ను ప్రార్థిస్తున్నాను, నా దేశాన్ని మరచిపోవద్దు!

గరుడపక్షి రూపున్న పర్వతాలలో, అగ్నిపర్వతాలు ద్రాక్ష మొక్కల వరుసలు
ఇళ్లు తెల్లగా పాలరంగులో, నింగి నీలపురంగుకు దగ్గరగా

ఒకపక్క ఆసియా, ఈ పక్కన యూరప్,
గాలిలో నిలబడి ఒంటరిగా, ఒంటరిగానే సముద్రంలో!

విదేశీయుల సంకల్పమూ లేదు, స్వదేశీయుల ప్రేమా కాదు
ఒకటే దుఃఖం, సంతాపం, ఓహ్, ప్రతిచోటా, అంతులేని వెలుగు.

నా కోపించిన చేతులు పిడుగును పట్టుకుంటాయి కాలానికి ఆవలివేపున.
నా స్నేహితులను పిలుస్తాను బెదిరింపులతో, రక్తం కారుతుండగా!

కాని, ఆ రక్తం దోచివేయబడింది, ఓహ్ బెదిరింపులు వేటాడబడినాయి.
గాలులు దూసుకువస్తున్నాయిప్పుడు, ఒకదానికెదురుగా ఇంకొకటి.

అర్థమయ్యే న్యాయ సూర్యుడు, నీవు, కీర్తిగల మిర్టిల్
వద్దు, నిన్ను ప్రార్థిస్తున్నాను, నా దేశాన్ని మరచిపోవద్దు.

## IX

ఇది అతడు
కనిపించని[41] మనలోని యూదా (Judas)
ఏడు ద్వారాలు, పొరలు అతడిని దాస్తాయి
సప్త సైన్యాలు అతడి ఆధ్వర్యాన బలుస్తాయి
గాలి యంత్రాలు అతడిని మోసుకుపోతాయి.
ఉన్నితో, తాబేలు చిప్ప రక్షణలో భారంగా ఉంటాడు
ఎలిసీస్, శ్వేతసౌధాలలో అతడిని ప్రతిష్ఠించాలి
ఏ భాషా అతడి స్వంతం కాదు, ఎందుకంటే అన్నీ అతడివే!
ఏ స్త్రీ అతడి స్వంతం కాదు, అందరూ అతడివారే!
సర్వ శక్తిమంతుడు!
అతడి అతిలోక వీక్షణమే ఒక అద్భుతం.
స్ఫటిక కిరణాల వెలుగు దగ్గర నల్లదుస్తుల వ్యక్తుల మందహాసం.
అర్ధనగ్న ఆడపులులు
లైకాబెట్టస్[42] స్థావరాలలో ఎగిసి పడతారా?
సూర్యుడికి తన కీర్తిని భవిష్యత్తులోకి తీసుకువెళ్లే దారి దొరకదు
అంతిమతీర్పు దినం రాదు, ఎందుకంటే
మనం, సోదరులం, మనమే అంతిమతీర్పు దినం
మన హస్తమే అమరత్వాన్ని పొందేది
అతడి ముఖంపై వెండి శకలాల్ని విసురుతూ–

## X

నా ముఖాన్ని చూసి వాళ్లు అపహాస్యం చేసారు, అలెగ్జాండ్రియన్ యువకులు[43]
వాళ్లన్నారు– “చూడు, శతాబ్దపు తెలివైన విహారయాత్రికుడు
ఏమాత్రం స్పందన లేనివాడు.
మనమందరం దుఃఖిస్తూ ఉంటే, అతడు ఆనందపడుతున్నాడు.
మరల, మనం ఆనందిస్తున్నపుడు
అతడు అకారణంగా ఏడుపు ముఖం పెడ్తున్నాడు.
ఏమీ పట్టించుకోకుండా, అతడు మన ఏడ్పులు దాటిపోతున్నాడు.
అతడు తన చెవుల్ని రాతికి అప్పజెప్పాడు
ఒంటరిగా, కడు జాగరూకతతో
మనకు కనిపించని వాటిని అతడు గమనిస్తాడు.
అతడికి స్నేహితులు గాని
అనుచరులు గాని లేరు.
తన శరీరాన్ని మాత్రమే నమ్ముకున్నవాడు
సూర్యుడి ముళ్ల ఆకుల లోపలి రహస్యాలకై శోధిస్తాడు.
అటువంటివాడితడు.
శతాబ్దపు సంతల నుంచి వెలివేయబడినాడు?
ఎందుకంటే అతడికి మనసు లేదు.
ఇతరుల కన్నీటి నుంచి లాభం సంపాదించే ఆలోచన లేదు.
మన కష్టాలను కాల్చే పొదనుంచీ లాభార్జన చేయడు,
మహా అయితే మూత్ర విసర్జన చేస్తాడు.
ఈ శతాబ్దపు క్రీస్తు వ్యతిరేకి, మొండి సాతానిస్టు.
మనమందరం దుఃఖిస్తుంటే
అతడు ధరిస్తాడు సూర్యుడిని;
మనమందరం ఆటపట్టిస్తుంటే
అతడు ధరిస్తాడు ఆలోచనలను,
మనమందరం శాంతిని ప్రతిపాదిస్తుంటే
అతడు ధరిస్తాడు కత్తిని”–
అలా వాళ్లు నా ముఖాన్ని అపహాస్యం చేసారు, ఆ అలెగ్జాండ్రియన్ యువకులు.

## ౯

ఈ ప్రపంచం, ఈ ప్రపంచం, ఇదే ప్రపంచం
అనేక సూర్యుల, ధూళిమయం, కల్లోలాల, ప్రశాంతతల సాయంకాలం
నక్షత్రమండలాల నేతపనితనం, నాచు మొక్కల వెండి తాపడం
జ్ఞాపకాలు మాయమై, స్వప్నాలు నిష్క్రమించేప్పుడు
ఈ ప్రపంచం, ఇదే ప్రపంచం రెండూ
ఓ కంచుతాళం, ఓ కంచుతాళం, వృధా సుదూర దరహాసం!

ఈ ప్రపంచం, ఈ ప్రపంచం, ఇదే ప్రపంచం
కాముకతా విధ్వంసం, జలధారల దురాక్రమణం,
వరదలకు ఎగువగా ఎగుర్తూ, తుఫానుల అడుగున దూకుతూ
గోళ్లు, గూని, అసహ్యామైన రీతిలో, ఎర్రజుట్టుతో
రాత్రిపూట వేణువుతో, పగలు వీణతో
నగరాల పరచిన కాలిబాట రాళ్లపై, మైదానాల తెరచాపలపై
చదును తలలతో, పొడుగు శిరస్సులతో
ఒప్పుకోని, ఒప్పుకోకపోనీ!
సొలొమాన్, హగ్గిత్ కుమారుడు[44] ఇద్దరూ.

ఈ ప్రపంచం, ఈ ప్రపంచం, ఇదే ప్రపంచం
ఉప్పొంగడం, స్ఖలించడం, పశ్చాత్తాపం, మబ్బులు కమ్మడం
ఖగోళ, భచక్ర నిర్మాణం, పైకప్పులపై వీరవిహారం
సూర్యుడి వారి అంచువద్ద, సృష్టి ఆవలి సరిహద్దు వద్ద
ఈ ప్రపంచం, ఇదే ప్రపంచం, ఈ రెండూ
ఇత్తడి, ఇత్తడిలా మోత, వృధా సుదూర మేఘం!

# చతుర్ధ పాఠం

## దురదగుంట మొక్కలున్న ఖాళీ ప్రదేశం

## (The Vacant lot with the Nettles[45])

ఆ శీతాకాలం, ఎండ కన్నెరగని రోజుల్లో, ఓ శనివారం ఉదయాన, అసంఖ్యాకంగా కార్లు, మోటార్‌సైకిళ్లు లెఫ్టెరిస్ (Leftteris) ఇంటి చుట్టుపక్కల[46], రేకుల పైకప్పుల నిండా జల్లెడలా రంధ్రాలు, వీధి పొడుగూనా మురికినీటి గుంటలు. కేకలు, పెడబొబ్బలు పిచ్చిపిచ్చిగా; ఆ కార్లు, మోటారుసైకిళ్ల నుంచి వచ్చిన మనుషుల మొహాలు సీసపు లోహంలా, వాళ్ల జుట్టు నిటారుగా ఎండుగడ్డిలా; వచ్చినవాళ్లు ఆజ్ఞాపించారు కరుకుగా, అక్కడ ఉన్నవాళ్లందరినీ ఆ దురదగుంట మొక్కలున్న ఖాళీ ప్రదేశంలో గుమికూడమని, వాళ్లు ఆపాదమస్తకం ఆయుధాలు ధరించి, వాళ్ల తుపాకుల్ని జనంవేపు గురిపెట్టారు. పిల్లలు, పెద్దలు వణికిపోతున్నారు భయంతో, జేబుల్లోనో, ఆత్మలోనో ఏదో రహస్యం దాచుకున్నట్లు. అవసరం కొద్దీ విధి నిర్వర్తిస్తున్నట్లు వాళ్లు వరసగా నిలబడ్డారు. వచ్చినవాళ్లు సీసపు లోహపు ముఖాలున్నవాళ్లు, జుట్టు నిటారుగా ఎండుగడ్డిలా ఉన్నవాళ్లు, నల్లబూట్లు తొడుక్కున్నవాళ్లు ముళ్లతీగె కంచెతో బంధించి, మబ్బులను రెండుగా కోయగా, మసి ఎంత గట్టిగా వచ్చిందంటే దవడలు దంతాలను వాటి వాటి స్థానాల్లో ఉంచలేకపోయినాయి.

అప్పుడు, దూరం నుంచి, నెమ్మదిగా నడుస్తూ, పడగ ముసుగు టోపీ తొడుక్కున్న మనిషి[47] ప్రత్యక్షమైనాడు, అతడి వేలు చూపించడానికి సిద్ధంగా, గంటలు గజగజ వణికాయి దేవదూతల మహా గడియారంలో అతడు ఎన్నిక చేసిన వాళ్లని జుట్టుపట్టుకు ఈడ్చుకుని వచ్చి ముందు వరుసలోకి తోసి పడేసారు నేలమీద తొక్కిపడేసేందుకు. ఆ క్షణం రానే వచ్చింది అతడు నించున్నాడు 'లెఫ్టెరిస్' ఎదురుగా. లెఫ్టెరిస్ ఏమాత్రం జంకలేదు. నెమ్మదిగా కళ్లు పైకెత్తి, దూరంగా చూసాడు, – సుదూరంగా తన స్వంత భవిష్యత్తులోకి– ఎదుటివాడికి ఏదో విద్యుద్ఘాతం తగిలినట్లై, వెనక్కి వంగాడు, దాదాపు పడబోతున్నట్లు. పిచ్చెక్కినట్లై, తన నల్లని ముసుగు పైకెత్తి ముఖాన ఉమ్మివేయబోయాడు; అయినా లెఫ్టెరిస్ (Lefteris) ఏమాత్రం జంకలేదు.

ఆ క్షణంలో, ఆ గొప్ప విదేశీయుడు[48] తన కాలర్ మీద మూడు చారలున్నవాడు, వెనుకనే అనుసరిస్తున్నవాడు, తన పెదాలపై వేలుంచి, గర్జించాడు,– "చూడు" –అన్నాడతడు "ఈ ప్రపంచపు దిశను మార్చేద్దామనుకుంటున్న వాళ్లను చూడు" – అయితే, ఆ దౌర్భాగ్యుడు, ఆ మాటలలో సత్యం తెలియనివాడు, తన చేతిలోని కొరడాను లెఫ్టెరిస్ ముఖంపై మూడుసార్లు ఝుళిపించినాడు. మూడోసారి కూడా లెఫ్టెరిస్ ఏమాత్రం జంకలేదు. అప్పుడు, తన చేతుల్లోని విలువలేని అధికారానికి కళ్లు పొరలు కమ్మి అంధుడై, ఆ విదేశీయుడు, తనేం చేస్తున్నాడో తనకే తెలియక, తన రివాల్వర్‌ను తీసి లెఫ్టెరిస్ ఎడమ చెవికింద పేల్చినాడు.

అందరూ భయపడిపోయినారు. సీసపులోహపు ముఖాలు, ఎండుగడ్డి జుట్టు, నల్లబూట్లు మైనపు రూపాన్ని దాల్చినాయి. ఎందుకంటే చుట్టూ ఉన్న గుడిసెలు భూకంపానికి వణికినట్లు వణికాయి గనుక, అనేక చోట్ల గోడలకున్న తారుకాగితం ఊడి రాలిపోయింది. దూరంగా, సూర్యుడి వెనుక, స్త్రీలు ఏడుస్తున్నట్లు కనిపించారు, మోకాళ్లపై వంగి దురదగుంట మొక్కలున్న ఖాళీ ప్రదేశంలో, నల్లగా రక్తం గడ్డకట్టిన చోటున. ఇంతలో దేవదూతల మహాగడియారం ఖచ్చితంగా పన్నెండు గంటలు కొట్టింది.

✧✧✧✧✧

**h**

కన్నీళ్లతో పూర్తిగా నిండిన కనులను
　　　　నేను కిటికీ వేపు మరల్చాను.
బయటకు చూసాను మంచుతో తెల్లబడిన
　　　　వృక్షాల వేపు, ఆ లోయ వేపు.
నేనన్నాను: "సోదరులారా, ఇది కూడా
　　　　ఏదో ఓరోజున కలుషితమవుతాయి.
ముసుగులు ధరించినవాళ్లు, రాబోయే శతాబ్దంలో
　　　　ఉరితాళ్లు సిద్ధం చేస్తున్నారు."

నేను దినంలోకి కొరికాను: కనీసం ఓ చిన్ని
　　　　ఆకుపచ్చ రక్తపు చుక్క కూడా రాలలేదు.
నేను తలుపుల వేపు అరిచాను. నా స్వరం
　　　　హంతకుల విచారాన్ని అందుకున్నది.
భూమధ్య ప్రదేశంలో ఏర్పడిన కేంద్రకం
　　　　క్రమేపీ పెరుగుతున్నది పెద్దగా చీకటిగా,
సూర్యకిరణం, చూడు, ఇటుగా
　　　　మృత్యుదారంగా మారుతున్నది.

అగ్ని, అలజడి కలవడానికి విఫలమై
　　　　నా ప్రజలను ఆకలి మంటలవేపు నెడ్తున్నవి.
నీవు జలధారల వద్ద నీటిని ఇచ్చినావు.
　　　　దేవదూతల నైటింగేల్ విహంగాలకు.
నీకు కూడా ఇవ్వబడింది, కారాన్ (Charon) చే
　　　　నీ పిడికెడు విధి లేక గమ్యం.
నూతుల లోలోతుల్లోంచి నీవిప్పుడు తోడుతున్నావు
　　　　అన్యాయంగా చంపబడిన వాళ్ల అరుపులు.

అగ్ని, అలజడి కలవడానికి విఫలమై
నా ప్రజలను ఆకలిమంటల వేపు నెడ్తున్నాయి.
దేవుడి గోధుమలు ఎత్తబడి, తీసుకుపోబడినాయి
భారీ ట్రక్కులు, వాహనాలలో
ఒంటరి, ఖాళీ నగరంలో
హస్తమొక్కటే మిగిలింది,
గొప్పగోడల మీద చిత్రించడానికి
రొట్టెను, స్వేచ్ఛను.

రాత్రి మ్రోగింది, ఇళ్లలో దీపాలు ఆరిపోయాయి
నా ఆత్మలోపల ఆలస్యమవుతున్నది
నేనెక్కడు తలుపు తట్టినా ఎవరూ వినిపించుకోవడం లేదు.
జ్ఞాపకం నన్ను చంపుతున్నది.
అది అంటుంది– "సోదరులారా, చీకటి ఘడియలు వస్తున్నవి,
కాలం చెబుతుంది ఆ విషయాన్ని,
మనుషుల సంతోషాలు కలుషితం చేసాయి
వికృతాకారుల పేవులను"–

కన్నీళ్లతో పూర్తిగా నిండిన నా కనులను
నేను కిటికీ వేపు మరల్చాను.
నేను తలుపుల వేపు అరిచాను, నా స్వరం
హంతకుల విచారాన్ని అందుకున్నది.
భూమధ్య ప్రదేశంలో ఏర్పడిన కేంద్రకం
క్రమేపీ పెరుగుతున్నది పెద్దగా, చీకటిగా,
సూర్యకిరణం, చూడు, ఇటుగా
మృత్యుదారంలా మారుతున్నది.

# XI

సోదరులారా! అరిచాను నేను–, మీరెక్కడున్నా,
మీ పాదాలు మిమ్మలెక్కడికి తీసుకువెళ్లినా,
ఒక జలధారను నిర్మించండి,
మీ స్వంత Mavroyeni fountain[49] జలధార.
మంచినీటి జలధార.
మధ్యాహ్నపు శిలాహస్తం
తెరచిన అరచేతిలో దాస్తున్నది సూర్యుడిని
చల్లటి ప్రవాహం, నేను ఆనందిస్తున్నాను.
అసత్యం తెలియని భాష
నా మనసును బిగ్గరగా ప్రకటించనీ.
నా పేవులు స్పష్టంగా చదవబడనీ
నేను ముందుకు పోలేను.
ఉరికొయ్యలు నా వృక్షాలను నాశనం చేసాయి.
నా కనులు నల్లబడినాయి
నేనిది భరించలేను.
కూడళ్ల వద్ద సైతం నేను దారి దిక్కుతోచని వాడినైనాను.
గదలు పట్టుకుని సెల్జుక్ (Seljuks)[50] లు వేచి ఉన్నారక్కడ
రాబందుల శిరస్సులున్న ఛాగాన్‌లు (Chagans)[51] చీకటిలో కుట్ర పన్నుతున్నారు.
శునకప్రియులు, శవభక్షకులు, చీకటి ప్రేమికులు
భవిష్యత్తును అశుద్ధంతో పరిపాలించబోతున్నారు.
సోదరులారా, ఎక్కడ చెడు మిమ్మల్ని కనుగొన్నా,
ప్రార్థించండి, డయొనిసియోస్ సొలొమోస్‌ను (Dionysios Solomos)[52]
ప్రార్థించండి, అలెగ్జాండ్రోస్ పాపాడయమాండిస్ (Alexandros Papadiamondis)[53]
అసత్యం తెలియని భాష,
మృతవీరుల ముఖాల్ని విశ్రాంతిలో ఉంచుతుంది,

పెదాలపైన కొద్ది అజుర్ నీలిఛాయను.
మంచినీటి జలధార,
మధ్యాహ్నపు శిలాహస్తం,
తెరచిన అరచేతిలో దాస్తున్నది సూర్యుడిని.
నీ పాదం కదిలినప్పుడల్లా, అరుస్తాను బిగ్గరగా
సోదరులారా, నిర్మించండి,
నిర్మించండి, జలధారను.
మీ స్వంత Mavroyeni జలధారను!

## XII

అర్ధరాత్రి గుండెలో, వరిపొలాల నిద్రలో
గాలి లేకపోవడం, నన్ను హింసపెడ్తుంది, పైపెచ్చు చంద్రుడి పాడు దోమ!
దుప్పట్లతో కుస్తీపట్టి, కళ్లు లావెక్కేలా
చీకటితో వృధా ప్రయత్నం చేస్తాను.
గాలులు, - గడ్డాలున్న వృద్ధులు-
రక్షకులు, హక్కుదారులు మా ప్రాచీన సముద్రాలకు,
మీరు ఆ రహస్యాలు తెలిసినవారు,
నా కళ్లముందు డాల్ఫిన్‌ను చిత్రించు.
డాల్ఫిన్ సుగీయి నా కనులముందు,
త్వరగా, గ్రీకువీరుడా, పదకొండవ గంట కొట్టనీ!
అది ముందుకువెళ్లి పూజా గృహ ఫలకాన్ని తాకనీ!
తాకి, బలిదానపు అర్థాన్ని మార్చనీ.
దాని శ్వేత నురగ పైకెగసి
రాబందులను, పూజారులనూ ముంచెత్తనీ!
అది సరిహద్దులను దాటి శిలువ రూపును విడుదల చేయనీ
చేసి, చెట్టుకు శిలువ కొయ్యను తిరిగి ఇవ్వనీ!
వృక్షపు కిర్రు సవ్వడి నాకు గుర్తుచేస్తుంది
అతడే నేనుగా ఉన్నదని

దాని తోక నా స్మృతులపై గాడిని చేస్తూ
నిర్దేశించని దారికావల నన్నుంచి
సూర్యుడి ఛాయలో నిలబెడ్తుంది మరోసారి,
సైక్లాడెస్ (Cyclades) దీవుల్లో అనాది గులకరాయిగా,
దుప్పట్లతో కుస్తీ పట్టి, నా గుడ్డి చేతుల్తో
వృధా ప్రయత్నం చేస్తాను చీకటిని పారద్రోలేందుకు.
గాలులు, గడ్డాలున్న వృద్ధులు,-
రక్షకులు, హక్కుదారులు, మా ప్రాచీన సముద్రాలకు,
మీరు, ఆ రహస్యాలు తెలిసినవారు,
ఆ త్రిశూలాన్ని నా గుండెలో దిగగొట్టు[54]
దానితో డాల్ఫిన్‌ను ఛేదించు.
అది నా చిహ్నం, అదే నేను.
ఆ విధంగా నా తొలి యవ్వనంతో నేను
నీలాల నింగిలోకి ఎగుర్తాను-అక్కడ నా రాజ్యాన్ని పొందుతాను.

## XIII

అనైతికమైన పనులు నా చేతులకు మచ్చలను తెచ్చాయి,
ఎలా వాటిని తెరవగలను?
సాయుధ భటులు నా కళ్లలో నిండిపోయారు,
నేనెక్కడ చూడగలను?
మానవ పుత్రులారా, నేనేమి పలకగలను?
భూమి భరిస్తుంది దుర్మార్గుల్ని, రెండింతలు దుష్టాత్మల్ని
నీకు శుభం, నా తొలి యవ్వనమా, అదుపు చెయ్యని పెదవీ!
నీవు నేర్పావు తుఫాను గులకరాయికి
అలల మధ్యలో ఉరుము ఎదురు చెప్పడం.
నీకు శుభం, నా తొలి యవ్వనమా!
నా కూకటి వేళ్లమీద ఎంత మట్టి చల్లావంటే

నా ఆలోచన కూడా మారింది ఆకుపచ్చగా!
నా రక్తంలో ప్రవహించింది ఎంతో కాంతి, చివరకు నా ప్రేమ కూడా
నింగి శక్తిని, అర్థాన్ని తీసుకున్నది.
నేను ఈ చివర్నుండి ఆ చివరకు ఉన్నాను స్వచ్ఛంగా,
మృత్యుహస్తాలలో ఒక పనికిరాని పాత్రగా
కాని క్రూరుల గోళ్లకు చిక్కిన ఆహారాన్ని.
మానవ పుత్రులారా, ఇక భయపడటానికేమున్నది.
తీసుకుపొండి నా పేవులను, నా పాట పూర్తి అయ్యింది.
తీసుకుపొండి నా సముద్రాన్ని, శ్వేత ఉత్తర గాలుల్తో సహా
విశాలమైన కిటికీ నిమ్మచెట్లతో నిండుగా,
అసంఖ్యాక పక్షిగీతాలు, ఒక బాలిక
ఆమె ఆనందాన్ని, ఆమెను స్పృశించడం చాలు నాకు,
వాటిని తీసుకుపొండి, నా పాట పూర్తి అయ్యింది!
నా కలల్ని తీసుకుపొండి, ఎలా చదవగలరు వాటిని మీరు?
నా ఆలోచనలను తీసుకుపొండి, ఎక్కడ ఉచ్చరించగలరు?
నేను ఈ చివర్నుండి ఆ చివరి వరకు స్వచ్ఛంగానే ఉన్నాను.
ముద్దాడుతూ, నేను ఆనందించాను కన్యాదేహాన్ని
ఊదుతూ, సముద్రపు ఉన్నికి రంగులు వేసాను.
నా ఊహలను దీవులుగా మార్చాను.
నా అంతరాత్మ మీద నిమ్మనీళ్లు చల్లాను.

## XIV

ఆకాశపు రూపున్న దేవాలయాలు
అందమైన ఆడపిల్లలు,
చక్కని పలువరుస మధ్య ద్రాక్ష ఫలాలు, మీరు మాకు తగినవారు!
పక్షులు అంతెత్తున మా హృదయభారాన్ని తొలిగిస్తూండగా
మేమెంత నీలాన్ని ప్రేమించేవాళ్లమో!
వెళ్లిపోయింది, వెళ్లిపోయింది,
జులై నెల తన మెరిసే అంగీతో.

మరి ఆ కఠిన శిల ఆగష్టునెల తన చిన్ని ఎగుడుదిగుడు తారలతో
కూడా వెళ్లిపోయింది.
లోతుల కళ్లలో నక్షత్రమీనాలింకా అనువదించబడలేదు.
కనుల లోతులలో సూర్యాస్తమయమింకా బట్వాడా చేయబడలేదు.
మనుషుల గర్వం సరిహద్దులను మూసివేసింది
ప్రపంచపు పక్కల గోడలు నిర్మించబడినాయి.
తొమ్మిది కోట బురుజులు ఆకాశమంతెత్తు లేచాయి.
బలిపీఠం మీద దేహం ముక్కలు చేయబడింది.
బయటకు వెళ్లే ద్వారాల వద్ద రక్షక భటులు.
అలా మనుషుల గర్వం సరిహద్దులను మూసివేసింది.
ఆకాశపు రూపున్న దేవాలయాలు, అందమైన ఆడపిల్లలు
చక్కని పలువరుసల మధ్య ద్రాక్ష ఫలాలు, మీరు మాకు తగినవారు!
పక్షులు అంతెత్తున మా హృదయభారాన్ని తొలగిస్తుండగా,
మేమెంత నీలాన్ని ప్రేమించేవాళ్లమో!
వెళ్లిపోయినాడు, వెళ్లిపోయినాడు, మెయిస్ట్రాస్[55] సూదిమొన చెప్పులతో,
ఆలోచన లేని గ్రెయిగాస్ ఒరిగిన ఎర్ర తెరచాపలతో,
వెళ్లిపోయారు; నేలకింద లోతుగా మబ్బులు పోగైనాయి.
నల్లటి గులకమట్టిని పైకిలేపుతూ, ఉరుము చప్పుళ్లు,
మృతుల ఆగ్రహం; నెమ్మదిగా కీచుమంటున్నది గాలిలో,
వారి రొమ్ములు బయటకు పొడుచుకుని, భయంకరంగా,
శిలల విగ్రహాలు తిరిగి వచ్చాయి మరలా!

మబ్బుల్ని వెనకనే వదిలి
శిలా విగ్రహాలు సముద్ర ప్రయాణం చేసాయి.
రొమ్ము ముందుకు, పొడవడానికన్నట్లు
గాలిలోకి వస్తుంటే
రాబందులు వాసన పసిగట్టి దూసుకు రాకుండానేమో!

చర్చి గంటలు మృత్యుఘోషను ప్రకటిస్తున్నపుడు
ఊరి మంద వచ్చింది

సముద్రాన్ని చూసే కొండవాలుల్నుంచి,
ఓ స్వరం గాలిని ఉత్తేజపరిచింది.
“పిల్లలారా, ఆకలి మన ఆత్మను నల్లబరచింది”–

దేశాల రహస్య కర్మాగారాలు
గోధుమల్నుంచి లోహాన్ని పోతబోస్తాయి.
వాళ్లకు అవసరం లేని రాక్షసుడికి ఆహారాన్నందిస్తాయి.
వాడి నోరు పెద్దగా పెరుగుతుంది.
ఏ ఒక్కరూ మిగలకుండా,– చప్పుడు చేసే ఎముకలు మినహా–

అయితే మొదట, కంపించిన లోయలో
పాతాళపు హేడెస్ మూలిగినట్లు
ఇళ్ల పైకప్పులు మేకులు లేనట్లు కూలిపోయాయి.
తెలియజెప్పేందుకు–ఆశలేదు అద్భుతం వస్తుందనే–
పసిపాపల రోదనలను మౌనంగా వింటున్నారు తల్లులు.

మృత్యువును రుచి చూసిన జీవితం
సూర్యుడిలా నగ్నంగా తిరిగి వచ్చింది.
ఇంకేమీ లేకుండానే వెళ్లిపోయింది.
ప్రతి దానిని వృధా ఖర్చు చేసిన జీవితం
శిధిలాలపై మేకులు కొట్టబడింది, ఓహ్, ఒకే ఒక ప్రకాశవంతమైన నల్లమందు పుష్పం

రాబందు ఒకవేళ తిరిగి వస్తే
అది చీల్చి తిన్న గొర్రెపిల్లకు గొంతును
పచ్చగడ్డినేలకు చెవి ఆనించి మనం వినవచ్చు ఆ స్వరాన్ని.
శిక్షణ పొందుతున్న మృతుల ఆగ్రహాన్ని,
ఒక చేత్తో చీకటిని కాజేసి, మరొక చేత్తో, దానిని చూపించడాన్ని.

✧✧✧✧✧

# అయిదవ పాఠం

## గొర్రెపిల్లల స్థావరం
## (The Courtyard of Lambs[56])

నా ప్రజలు అన్నారు– "నాకు నేర్పిన న్యాయాన్ని నేను అనుసరించాను. చూడు, శతాబ్దాల తరబడి నేను ఎదిగాను మూసిన తలుపులున్న ద్వారం వద్ద నగ్నంగా నిలబడి ఎదురుచూస్తూ, ఆ గొర్రెపిల్లల స్థావరం దగ్గర. ఆ గొర్రెల మందకు నా గొంతు తెలుసు, నేను ఈలవేయగానే అవి గంతులు వేసి 'బా' 'బా' అని అరిచేవి. కాని మిగతావి, నా సహనాన్ని తెగ మెచ్చుకునేవి గోడల మీంచి, చెట్ల మీద నుంచి దుమికి గొర్రెపిల్లల మంద మధ్యలోకి ముందుగా దుమికేవి. అక్కడ నేనెప్పుడూ నగ్నంగానే ఉండేవాడిని. మందలేకున్నా" –అని దుఃఖించారు ప్రజలు. వారి పళ్లమీద అనాది ఆకలి మెరిసింది; వాళ్ల ఆత్మ కష్టాల చేదుతో కీచుమన్నది, తెగించిన మనిషి గులకరాళ్ల మీద అడుగులు వేసినప్పుడు వచ్చే ధ్వనిలా!

అప్పుడు ఎవరైతే గొప్ప ఒప్పందాలను కలిగి ఉన్నారో వాళ్లు ఈ శబ్దాన్ని విని, భయపడినారు. ఎందుకంటే వాళ్లకు తెలుసు ప్రతి సూచనలు ఎంత వివరంగా అర్థం చేసుకోవాలో, తరచుగా, మైళ్ల దూరం నుంచే, వారికేది లాభం తెస్తుందో వాళ్లకు తెలుసు. సగం మంది ఆ వేపున సగంమంది ఇటువేపున, మిగతావాళ్లను అటూ ఇటూ లాగుతూ అన్నారు– "మీ పనులు మంచివి, మెచ్చుకోతగ్గవి. మీరు చూసేది గొర్రెపిల్లల మంద ఉన్న చోటుకున్న తలుపు. మీ చేతులు పైకెత్తండి. మీతో పాటు మేమున్నాం. లోహాన్ని, అగ్నిని మేం చూసుకుంటాం. ఇళ్ల గురించి కంగారు వద్దు. కుటుంబాల గురించి విచారం వద్దు. మీ కుమారుడు, తండ్రి, సోదరుడు వీళ్ల గొంతులు వినిపించినా పట్టించుకోవద్దు. మీలో ఎవరైనా అలా ఆందోళన చెందినా, విచారపడినా, ఆగినా, మీరు తెలుసుకోవాలి. అలాంటి వాడిదే పాపం. పాపి తలమీద మేము తెచ్చిన లోహం, అగ్ని మండుతూ పడ్తుంది"–

వాళ్లు తమ మాటలను ముగించక ముందే, దూరంగా వాతావరణంలో మార్పు రాసాగింది, మబ్బుల నలుపు దగ్గరలోని మనుషుల మందలో. గాలి దిగువగా వచ్చినట్లు రోదనల శబ్దం, అది శరీరాలను ఖాళీగా విసిరేసింది. వాళ్ల ముఖాలు నీలంగా, మాటలు కోల్పోయి, పైకి తిప్పబడి ఉన్నాయి, అయితే వాళ్ల చేతులు వాళ్ల జేబుల్లోపలికి పెట్టబడి, ఏదో చిన్ని లోహపు ముక్కను పట్టుకున్నట్లు– ఓ అగ్ని శలాకనో, లేక పదునైన మొన, చెక్కిన అంచునో వాళ్లు ఒకరికెదురుగా ఒకరు కవాతు చేసారు, ఒకరి గురించి ఇంకొకరికి తెలియదు. కొడుకు గురిపెట్టాడు తండ్రికి, అన్న గురిపెట్టాడు తమ్ముడికి. ఆ విధంగా అనేక ఇళ్లు మిగిలిపోయాయి. చాలామంది స్త్రీలు వరుసగా రెండుమూడు సార్లు నల్లటి వస్త్రాలు ధరించవలసి వచ్చింది. ఇంకా కొంచెం ముందుకు వెళ్లి చూడు– ఏముంది, ఏమీ లేదు– కిరణాల మధ్య ఊళ వేస్తున్న గాలి. ఇక్కడా అక్కడా మసిపూసుకున్న రాళ్లు, చంపబడిన వాళ్ల శకలాలను ఆరగిస్తున్న పొగ.

ముప్పై మూడు మాసాలు, ఇంకా ఎక్కువే, చెడు నిలిచింది, రాజ్యమేలింది, వాళ్లు గొర్రెపిల్లల చోటు తలుపును తడుతూనే ఉన్నారు. ఏ గొర్రెపిల్ల గొంతూ వినబడలేదు కత్తి కింద మినహా. తలుపు చప్పుడూ వినరాలేదు. అది మంటల్లో మాడి మసై పోయేప్పుడు మినహా, ఎందుకంటే నా ప్రజలే ఆ తలుపు, ఆ దారి, ఆ గొర్రెపిల్లల మంద కూడా!

✧✧✧✧✧

## (j)

ప్రేమ రక్తం నన్ను దోచింది ఊదారంగులో[57]
ఇంతకు ముందెన్నడూ చూడని సంతోషాలు నన్ను నీడలో కప్పినాయి,
మానవత్వపు దక్షిణ గాలిలో నేను తప్పుపట్టి రాలాను.
సుదూరాన ఉన్న మాతా, నా శాశ్వత గులాబి పుష్పమా![58]

విస్తరించిన సముద్రాలలో వేచి వున్నారు, వాళ్లు నాకోసం
మూడు తెరచాప స్తంభాల యుద్ధమానవులతో నన్ను విధ్వంసం చేసారు
నాకూ స్వంత ప్రేమ ఉన్నది, అదే నా పాపం.
సుదూరాన ఉన్న మాతా, నా శాశ్వత గులాబీ పుష్పమా!

జులై నెలలో ఆమె విశాల నయనాలు
అర్థ నిమీలితాలు, నా పేవులలో లోలోకి, వెలుగు నిచ్చాయి,
ఓ క్షణకాలపు కన్యా జీవితం
సుదూరాన ఉన్న మాతా, నా శాశ్వత గులాబీ పుష్పమా!

ఆ రోజు నుంచి శతాబ్దాల ఆగ్రహం
నన్ను శపిస్తూ నామీద విరుచుకుపడింది.
–"నిన్నెవరు చూసారో, అతడు బతకాలి రక్తం, రాళ్లపై"–
సుదూరాన ఉన్న మాతా, నా శాశ్వత గులాబీ పుష్పమా!

మరొక్కసారి నేను నా స్వదేశపు రూపు దాల్చాను
రాళ్ల మధ్య పెరిగి పూలు పూచాను.
హంతకుల రక్తాన్ని కాంతితో ప్రక్షాళన గావించాను
సుదూరాన ఉన్న మాతా, నా శాశ్వత గులాబీ పుష్పమా!

## XV

నేను నీ ఇచ్ఛను, ప్రభూ, ఇక్కడ నేను నీ ఋణం తీర్చుకుంటాను.
నేను క్షమను ప్రసాదించలేదు.
నేను విన్నపానికి లొంగలేను.
ఎడారిని గులకరాయిలా భరించాను.
ఇంకేమిటి, ఇంకేమిటి, నాకు ముందున్నది?
నక్షత్రాల గుంపును నీ చేతుల్లోకి తోలాను.
ఆమెను ఆపేముందే
సంధ్య వారిని తన వలలోకి ఆకర్షించింది.
ఆమె నీ ఇచ్ఛ!
కోటలతో ఉన్న కొండలు, ఫలాల్ని ప్రసాదించే సముద్రాలు
గాలికి ఎదురుగా కూర్చున్నాను నేను.
సంధ్యాకాంతులు చర్చిగంటలు వాటిని తాగివేసాయి,
ఆ గంటలు నీ ఇచ్ఛ!
సర్వేంద్రియాలతో అరుస్తున్నట్లు పచ్చగడ్డిని పెంచాను
అది మరల ఒరుగుతున్నది ఓ పక్కకు,
జులై నెల ఎండకు మలమల మాడుతూ.
ఈ వేడిమి నీ ఇచ్ఛ!
ఇంకేమిటి, ఇంకేమిటి, నాకు ముందున్నది?
చూడు, అది నీవు మాట్లాడేది, నేను సత్యమై వచ్చేది.
నేను రాయి విసుర్తాను, అది నా పైనే పడ్తుంది.
నేను గనుల్ని తవ్వతాను, నింగిని విస్తృత పరుస్తాను.
పక్షుల్ని వేటాడుతాను, వాటి భారంతో నన్ను నేను కోల్పోతాను.
నేను నీ ఇచ్ఛను, ప్రభూ, నేను నీ ఋణం తీర్చుకుంటాను,
నీవు అనాది మూలకాలవు
పగళ్లూ, రాత్రులూ నీవే.

సూర్యుళ్లు, నక్షత్రాలు, తుఫానులూ, ప్రశాంతత
ఒక పద్ధతిలో నాశనం చేసుకుని,
నా మృత్యువుకు వ్యతిరేకంగా నేనే పోరాడుతాను.
అది కూడా నీ ఇచ్ఛయే కదా!

## XVI

ఆకాశపు రూపున్న దేవాలయాలు
ఇంద్రియ సుఖాలను ముందుగానే ఉత్తేజపరచాను.
ముందుగానే వెలిగించాను పోప్లర్‌ను.
చేతుల్ని ముందుకు జాపి నేను సముద్రంలోకి దూసుకువెళ్లాను.
అక్కడ, ఒంటరిగా, దానిని నిర్మించాను.
నీవు ఊదావు, తుఫానులు చుట్టుముట్టాయి నన్ను.
ఒకదాని తరువాత ఒకటి నా పక్షుల్ని తీసుకుపోయావు.
ప్రభూ! నీవు నన్ను పిలుస్తున్నావు, ఎలా తప్పించుకోగలను?
నేను భవిష్యత్తులోకి నెలలు, సంవత్సరాల వేపు చూసాను.
నేను లేకుండా అవి మరల తిరిగివస్తాయి.
నన్ను నేను గట్టిగా కొరికాను ఎంతగా అంటే
నా రక్తం ఉప్పొంగడం గమనించాను నేను.
నెమ్మదిగా అది నా భవిష్యత్తులోకి పడింది.
నా దోషపు ఘడియలో నేలను తవ్వి
వణుకుతూ బాధితుడిని నా చేతుల్లోకి లేవనెత్తాను.
ఎంతో మృదువుగా మాట్లాడినప్పుడు
ఆ బాధితుడి కనులు మెల్లగా తెరుచుకుని
నేలపై మంచును జారవిడిచాయి, నా దోషమున్న నేలపై
ప్రేమ శయ్యపై చీకటిని విసిరాను నేను,
నా మనసులో ప్రాపంచిక విషయాలు నగ్నంగా నడయాడగా,
నా ఇంద్రియ కణాలను దూరంగా విసరగా

బాధతో, స్త్రీలు, నెమ్మదిగా తిరిగారు సూర్యుడి క్రింద.
మరల జన్మనిచ్చారు గోచరమైన వాటికి,
ప్రభూ, నీవు నన్ను పిలుస్తున్నావు, ఎలా తప్పించుకోగలను?
ఇంద్రియ సుఖాలను ముందుగానే ఉత్తేజపరచాను.
వెలిగించాను ముందుగానే పోప్లర్‌ను.
చేతుల్ని ముందుకు జాపి సముద్రంలోకి దూసుకు వెళ్లాను
అక్కడ ఒంటరిగా దానిని నిర్మించాను.
నీవు ఊదావు, నా పేవులు బెంగపెట్టుకున్నాయి
ఒకదాని తరువాత ఒకటి నా పక్షులు తిరిగి వచ్చాయి.

✧✧✧✧✧

**(k)**

నేను తలగొరిగించుకుంటాను, హరిత విషయాల మునీ,
భక్తితో పక్షిజాతికి సేవ చేస్తాను.
అత్తి చెట్ల ఉదయగీతానికల్లా నేను వస్తాను రాత్రి నుంచి.
పొగమంచు కప్పబడిన, నా అంగీని తెస్తాను
లోపల నీలం, పింక్ ఎరుపు, ఊదారంగులతో
ఉదారమైన నీటి బిందువులను మండిస్తాను.
మరింత ఉదారంగా నేను.

మచ్చలేని బాలికలను ప్రతినిధులుగా నిలుపుతాను
విశాల సముద్రపు నేత వస్త్రాలనే ధరింపచేస్తాను.
నేను ప్రార్థిస్తాను నా స్వచ్ఛత అందుకోవాలని
మిర్టిల్ సహజాతాలను, క్రూరమృగాల కండబలాన్ని,
నా వేగిరపడే పేవులలో మునిగిపోవాలని
నీచపు, అస్వాభావికపు, మబ్బులు కమ్మినట్లు
నేను మరింత ఉత్సాహంగా

మరింత అనైతికమైన కాలాలుంటాయి.
లాభం, ఆత్మగౌరవం, పశ్చాత్తాపానికి, కొరడా దెబ్బలకు చెందినవి
రక్తపు పిచ్చెక్కిన అలెగ్జాండర్ గుర్రం బుసెఫలాస్ (Bucephalus)[59] కుమ్మబోతుంది.
నా శ్వేత విరహాన్ని, బెంగను కాళ్లతో తొక్కి,
వీరత్వం, ప్రేమ, వెలుగు
వాటిని ఆఘ్రాణించడం గొప్పగా, సకిలించడం
అతడు మరింత శక్తివంతుడు

అయితే అప్పుడు, నిక్కబొడిచిన లిల్లీల ఆరవగంట సమయాన

నా తీర్పు కాలంలో పగులు చూపినప్పుడు

నా కనుల నుంచి పదకొండవ ఆజ్ఞ వెలువడుతుంది.

ఈ ప్రపంచమో, ఇంకేదీ ఉండదో

పురిటినెప్పుల బాధ, దేవునితో ఐక్యం, ఎప్పటికీ

నా ఆత్మ నిర్ణయించిన న్యాయంతో నేను ప్రకటించినది

నేను మరింత న్యాయమూర్తిని.

✧✧✧✧✧

# ఆరవ పాఠం

## జోస్యం
## (Prophetic)

పాపం–చేసిన చానా ఏళ్ల తరువాత– దానిని వాళ్లు – ధర్మం అని పిలిచారు చర్చిలలో, అని ఆశీర్వదించారు– తుఫాను తరువాత– మానవుడి మనసులో జన్మిస్తుందది– పాత నక్షత్రాల శిధిలాలను, స్వర్గపు బూజు పట్టిన మూలల్ని తుడిచివేస్తుంది. అప్పుడు సృష్టి, అనాది పాలకుల పనులకు రుసుము చెల్లిస్తూ, గజగజ వణుకుతుంది. హేడెస్ పాతాళంలో అల్లకల్లోలం చెలరేగి పలకలమర్చిన నేల సూర్యుడి ఒత్తిడికి విపరీతంగా సాగుతుంది. అయితే మొదట సూర్యుడు తన కిరణాలను ఆపుతాడు. అది గుర్తు, కలలు తమ ప్రతీకారాన్ని తీర్చుకునే రోజు వచ్చిందనేదానికి అప్పుడు సూర్యుడు మాట్లాడ్తాడు, –'బహిష్కరింప బడిన కవీ, మాట్లాడు, నీ శతాబ్దంలో నీవేమి చూస్తున్నావు?'–

–నేను చూస్తున్నాను దేశాలు, ఒకప్పుడు గర్వించి పొగరుగా ఉన్నవి, కందిరీగలకు, అడివి కూరాకులకు ఆలవాలమైనవి.

– నేను చూస్తున్నాను గాలిలోకి ఎగిరిన గొడ్డళ్లు చక్రవర్తుల, సేనానాయకుల శిలావిగ్రహాలను పగలగొట్టడాన్ని

– నేను చూస్తున్నాను వ్యాపారులు తమ శవాలపై లాభాలను, డివిడెండ్లను నగదుగా మార్చుకోవడాన్ని,

– నేను చూస్తున్నాను రహస్య అర్థాల సంవిధానాన్ని

పాపం చేసిన చానా ఏళ్ల తరువాత– దానిని వాళ్లు– ధర్మం– అని పిలిచారు చర్చి దేవాలయాలలో అని ఆశీర్వదించారు. దీనికి ముందు, ఆగి చూడు, అందమైన ఫిలిప్స్, రాబర్ట్లు[60], తమని తాము ప్రేమించుకునే Narcissists నాలుగు రోడ్ల కూడళ్ల వద్ద నిలబడి ఉంటారు. వాళ్లు వేళ్లకు ఉంగరాలు తిరగేసి తొడుక్కుని, ఇనుప మేకులతో తల దువ్వుకుని, రొమ్ములపై కపాలాలు ధరించి, వింతలు ఇష్టపడే స్త్రీలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తారు.

ఆ స్త్రీలు కూడా ఆకర్షింపబడడి వాళ్లకు వశులౌతారు. అప్పుడు ఆ మాట సత్యమౌతుంది. –'అందం చుట్టూరా సంతలో ఈగలు మూగుతాయనేది'– వేశ్య దేహం అవమానించబడ్తుంది, ఎందుకంటే అసూయ చెందేందుకు ఏమీ లేదు గనుక. అప్పుడు వేశ్య వాదిగా మారి జ్ఞానులను, గొప్పవాళ్లకు వ్యతిరేకంగా వాదిస్తూ, తానిన్నాళ్లూ సేవచేసిన విటులను సాక్షులుగా పిలుస్తుంది. తనపై ఉన్న శాపాన్ని వదిలించుకుని తన చేతిని తూర్పువేపు చాస్తుంది అరుస్తూ– 'బహిష్కరింపబడిన కవీ, మాట్లాడు, నీ శతాబ్దంలో నీవేమి చూస్తున్నావు?'–

–నేను చూస్తున్నాను Hymmetus[61] రంగులను మన New Civil Code పవిత్ర పీఠం వద్ద.

నేను చూస్తున్నాను యువకుడైన Myrto, Sikines[62] నుంచి వచ్చిన వేశ్యను, సంతలో ఆవిష్కరింపబడిన శిలావిగ్రహాన్ని. జలధారలు, నిలబడిన సింహాలున్న చోటున.

–నేను చూస్తున్నాను బాల బాలికలను annual Lottery of Couples వద్ద

– నేను చూస్తున్నాను పైన గాలిలో Erectheum of Birds[63]

తుఫాను తరువాత– మానవుడి మనసు జన్మనిచ్చింది దానికి– అది తుడిచివేస్తుంది పాత నక్షత్రాల శిథిలాలను, స్వర్గపు బూజు పట్టిన మూలలను; అయితే దానికి ముందు ఇది. ఆగి చూడు! తరాలకు తరాలు ఈ వంధ్య నేలను దున్ని పోతాయి. రహస్యంగా పాలకులు తమ మానవ వస్తు సంచయాన్ని లెక్కలు వేసుకుంటారు. యుద్ధాలు ప్రకటిస్తూ; పోలీసు అధికారులు, సైన్యపు న్యాయాధిపతులు, వాళ్ల వంతు పాత్ర వాళ్లు పోషిస్తారు, బంగారాన్ని అనామకులకు వదిలి, వాళ్లు గర్వం అహంకారాన్ని, బలిదానాన్ని వేతనాలుగా పొందుతారు. గొప్పగొప్ప నౌకలు తమ పతాకలను విశాలపరచగా, కవాతు గీతాలు వీధులను ఆక్రమిస్తాయి. బాల్కనీలు విజేతలపై పూలవర్షం కురిపించగా, అతడు శవాల దుర్వాసనలో జీవిస్తాడు. చీకటి అతడికి సరిపడా సమాధి నోటిని తెరుస్తుంది అతడి పక్కనే, అరుస్తూ– 'బహిష్కరింపబడిన కవీ, మాట్లాడు, నీ శతాబ్దంలో నీవేమి చూసావు?'–

– నేను చూసాను సైన్యపు న్యాయాధిపతులు పునర్జీవన విందులో కొవ్వొత్తుల్లా కాలిపోవడానిని,

– నేను చూసాను పోలీసు అధికారులు తమ రక్తాన్ని ఆకాశాల పరిశుభ్రతకు ధారపోయడానిని,

–నేను చూసాను మొక్కల, పూల, శాశ్వత విప్లవాన్ని

– నేను చూసాను ప్రేమ మరపడవల్ని.

అప్పుడు సృష్టి, అనాది పాలకుల పనులకు రుసుము చెల్లిస్తూ గజగజ వణుకుతుంది. హేడెస్‌లో అల్లకల్లోలం మీదపడగా సూర్యుడి మహాఒత్తిడికి నేల పలకలు సాగిపోతాయి. అయితే దీనికి ముందుగా, ఆగి చూడు, రక్తం అకారణంగా వృద్ధాప్యంలోకి మారగా యువకులు నిట్టూర్పు విడుస్తారు. జుట్టు గొరిగించబడిన ఖైదీలు తమ భోజన పాత్రలను ఇనుప కడ్డీలకు తాకించి గణగణ మోగిస్తూంటారు. అన్ని ఫ్యాక్టరీలు ఖాళీలౌతాయి. మరల అవసరం వచ్చినప్పుడు నిండుతుంటాయి. ఆ విధంగా దాచిపెట్టిన స్వప్నాలను మరల తయారుచేసి అసంఖ్యాకమైన పెట్టెలలో పెట్టి, వేయి రకాల బ్రాండ్ల పేర్లతో సీసాలలో నింపుతారు. రాబోయే సంవత్సరాలు, తమ బ్యాండేజీలు, కట్లతో పాలిపోయి నీరసంగా ఉంటాయి. ప్రతి ఒక్కరికీ ఒక ఔన్సు సంతోషం దొరుకుతుంది. వ్యక్తి లోపల విషయాలు అప్పటికే అందమైన శిథిలాలుగా మారి ఉంటాయి. అప్పుడు కవి, బహిష్కరింపబడడానికి ఏ ప్రదేశమూ లేక ఏడ్వడానికి చోటు దొరకక, తన ఆచ్ఛాదనలేని రొమ్ము నుంచి తుఫాను ఆరోగ్యాన్ని ఖాళీ చేసి, తన లోపలి అందమైన శిథిలాల పక్కన నిలబడతాడు. అప్పుడు ఆఖరి మనుషులు అంటారు మొదటి పదాన్ని– –గడ్డిమరల ఏపుగా పెరుగుతుంది, స్త్రీ తన పక్కన సూర్యకిరణంలా పైకి లేస్తుంది అని. మరల అతడు స్త్రీని పూజిస్తూ ఆమెను గడ్డిపైన శయనింపచేస్తాడు, ఆజ్ఞాపించబడినట్లుగానే. కలలు తమ ప్రతీకారాన్ని తీర్చుకుంటాయి, అది తరతరాలను ఎప్పటికీ, ఎల్లప్పటికీ నాటుతాయి.

✧✧✧✧✧

## i

నేను నా నోటిని తెరచినప్పుడు సముద్రం ఆనందిస్తుంది
నా మాటలను అది దాని గుహల్లోకి తీసుకునిపోతుంది.
వాటిని చిన్ని సీల్ జంతువుల చెవుల్లో గుసగుసలాడ్తుంది,
మనుషుల కష్టాలకు రాత్రిపూట దుఃఖిస్తాయవి.

నేను నా రక్తనాళాలను చెక్కుతాను, స్వప్నాలు ఎర్రగా మారుతాయి
అవి చిన్న పిల్లలాడుకునే సందుల్లో వాళ్లెగిరే తాళ్లవుతాయి.
మెలకువగా ఉండే బాలికల చేతిలో కాగితాలవుతాయి
వాళ్లు రహస్యంగా ప్రేమ అద్భుతాలను వింటూంటారు.

హనీసకిల్ పూల పరిమళాలతో మత్తెక్కి నేను తోటలోకి వెళ్లాను
నా రహస్య మృతులను అక్కడ పూడ్చిపెట్టాను.
మోసగించిన నక్షత్రాల స్వర్ణదారాల కోసం
అవి అగాధంలోకి పడిపోయేలా చేసాను.

ఇనుము తుప్పు పట్టింది, నేను శతాబ్దాన్ని శిక్షించాను.
అసంఖ్యాక సూదిమొనలు గుచ్చుకుని బాధపడిన వాడిన నేను,
వయొలెట్లు, హయాసింథ్‌ల నుంచి నేను
హీరోలకు (నాయకులకు) పనికివచ్చే కొత్త కత్తిని తయారుచేసాను.

నేను నా రొమ్మును నగ్నపరచి, గాలుల్ని వదిలిపెట్టాను
అవి శిథిలాలను, విరిగిన ఆత్మలను ఊడ్చుకుపోయాయి
భూమి పైనున్న మురికి మబ్బులను తొలగించాయి
ఆనందపు మైదానాల్ని ప్రత్యక్షం గావించాయి.

## XVII

నేనిప్పుడు సుదూర పాపరహిత దేశానికి వెళ్లే దారిలో ఉన్నాను.
నన్ను అనుసరిస్తున్నాయి ఖేచరాలు,
వాటి శిరోజాల్లో ధృవ కాంతులు
వాటి చార్మాలపై మృదువైన తాపడం
మోకాళ్లతో తవ్వుకుంటూ గడ్డిలో పోతున్నాను
నా ఊపిరి తొలగిస్తున్నది భూమి ముఖం నుంచి
ఆఖరి నిద్రా గుత్తులను,
చెట్లు నడుస్తున్నాయి గాలికి ఎదురుగా నా పక్కన
నేను చూస్తున్నాను గొప్పగొప్ప అద్భుతాలను, వింతలను
హెలెన్ నేలమాళిగలో స్ఫటిక జలధార
శిలువ గుర్తు, డాల్ఫిన్ చేసిన త్రిశూల గాయం
అపవిత్ర ముళ్లకంచె తీగ, శ్వేత రహదారి ద్వారం
దానిగుండా నేను కీర్తితో పోగలను.
నన్ను మోసం చేసిన మాటలు, అవమానించిన ముష్టిఘాతాలు
మిర్టిల్‌గా, పామ్ శాఖలుగా మారినాయి.
అర్థం: Hosanna to the coming one, స్వాగతం!'–
నేను చూస్తున్నాను ఫలపు ఆనందం–అనాధ బతుకు
ఏటవాలు ఆలివ్‌తోటల వేళ్ల మధ్య నీలిరంగు
సంవత్సరాల ఆగ్రహం ఇప్పుడు ఇనుప చువ్వల వెనక
మెరీనా లోతులు, విశాల తీరం
అందమైన కనుల మాయలో తడుస్తున్నవి.
నేను నా స్వచ్ఛతలో నడుస్తాను
నన్ను మోసం చేసిన కన్నీళ్లు, అవమానాలు
అవి ఊపిరులై, అస్తమించని పక్షులు
అర్థం: 'Hosanna to the coming one!'
రాబోయే రక్షకునికి జయం, జయం!
నేనిప్పుడు సుదూర పాపరహిత దేశానికి వెళ్లేదారిలో ఉన్నాను.

# XVIII

నేనిప్పుడు ముడతలు పడని సుదూర దేశానికి వెళ్లే దారిలో ఉన్నాను.
నన్నిప్పుడు గాఢమైన నీలిరంగు బాలికలు అనుసరిస్తున్నారు.
చిన్ని శిలా అశ్వాలు కూడా,
సూర్యుడి చిన్ని చక్రం వాటి విశాలమైన కనుబొమలపై,
తరతరాల మిర్టిల్ నన్ను గుర్తుపట్టాయి.
జలాల పవిత్ర తెరపై నేను వణుకుతూ
పవిత్రత, పవిత్రత, holy, holy అని అరుస్తున్నప్పటి నుంచీ
అతడు, హెడెస్ పాతాళలోకాన్ని ఆక్రమించినవాడు, ఎరాస్ రక్షకుడు
లిలీపూల యువరాజు[64]
నేను చూసాను ఒక్కక్షణం నేను చిత్రించబడడానిని
ఆ క్రెటెన్ శ్వాసలతోనే,
ఆ విధంగా క్రొకస్‌పై నింగి నింద తొలగిపోతుందని
ఇప్పుడు నిమ్మకు ఆ బాధ్యత అప్పజెప్పాలి
నా వాస్తవ న్యాయాలు,
ఆశీర్వదింపబడినవి, నేనంటాను, అవి కలుషితం కాని
వారిని గుర్తించేంత శక్తివంతమైనవి.
వాటి దంతాలకు మత్తెక్కించే చనుమొన
అగ్నిపర్వతాల రొమ్ములు, కన్యల ద్రాక్షతీగెలు
వాటిని నా అడుగుజాడలను అనుసరించనివ్వండి!
నేనిప్పుడు ముడతలు పడని సుదూర దేశానికి వెళ్లేదారిలో ఉన్నాను.
ఇప్పుడిది మృత్యుహస్తం
అది జీవితమనే బహుమతిని ఇస్తుంది.
ఇక్కడ నిద్ర ఉండదు
మధ్యాహ్నపు గంట మ్రోగుతుంది.
నెమ్మదిగా, కాలే శిలలపైన అక్షరాలు చెక్కబడినాయి,
–ఇప్పుడు, మరియు ఎల్లప్పుడు కీర్తించబడండి!'–
ఎల్లప్పుడూ, ఎల్లప్పుడూ మరియు ఇప్పుడు, ఇప్పుడు
పక్షులు గానం చేస్తాయి.
–'చెల్లించిన వెల కీర్తించబడును గాక!'–

# III. కీర్తి

## (The Gloria[65])

కీర్తించబడును గాక, మానవుడు
శిలలపై తొలిచిన తొలి ప్రార్థన.
మృగంలోని ఉద్వేగశక్తి సూర్యుడిని నడిపించడం
గానం చేసిన మొక్క, అలాగే పగటి గులాబి

నీళ్లలోకి దూకే నేల, తన వెనుకను పెంచుకుంటూ
రాతిగుర్రం, సముద్ర స్వారీ
అసంఖ్యాక చిన్నిగొంతులు
పెద్ద శ్వేత శిరస్సు పాజిడాన్ దేవుడిది.

మెర్ మెయిడ్[66] జలకన్య హస్తం కీర్తించబడును గాక!
స్కూనర్ పడవను రక్షిస్తున్నట్లు పట్టుకుని
దానిని గాలికి అంకితం చేస్తున్నట్లు
పడవేయబోతున్నట్లు, కాని అది వాస్తవం కాదు.

చర్చి పైకప్పు పైన చిన్ని హెరాన్ క్రౌంచ పక్షి
ఉదయం తొమ్మిది బెర్గామాట్ పరిమళంలా
లోతుల్లోతుల్లో స్వచ్ఛమైన గులకరాయి
పైకప్పులు, తోటలు నీలిరంగు నింగివి.

మోగుతున్న గంటలు ప్రమాద సూచకంగా, చేస్తున్నవి ప్రార్థనలు, సేవలు
అవి సముద్రాన్ని పవిత్ర కన్యలా ఉప్పొంగజేస్తున్నవి
ఆ దెబ్బకు నారింజలు అగ్నిలో కాలుతున్నవి
వాటి ఈలలు పర్వతాలను పిలువగా అవి పరిగెత్తుకుని వస్తున్నవి.

గడ్డం లేని నావికులు తుఫాను సముద్రంలో,
పరుగు తీసేవాళ్లు, పవిత్ర దివ్యమైళ్ల దూరాలు దాటినారు
హెర్మేలు తమ సూదిమొన టోపీలతో నిలబడగా
నల్లటి పొగ తన మంత్రదండాన్ని కదిలిస్తున్నది.

Maistros, Levantes, Garbis67
Pounentes, Graigos, Siroccos
Ostria, Tramountane.

చెక్కబల్ల కీర్తించబడును గాక!
ఎర్రటి ద్రాక్షసారా, సూర్యుడి మరకలతో ఉన్నది,
నీళ్లు పైకప్పున అటూ యిటూ తూగుతున్నవి
ఆ మూలన ఫిలొడెండ్రాన్ విధి నిర్వహణలో ఉన్నది.

గోడలు అలలతో చేతులు కలిపినాయి
ఇసుకలో ఒక పాదం జ్ఞానాన్ని పోగుచేస్తున్నది
సికాడా వేలాది సికాడాలను అంగీకరింపచేసింది
అంతరాత్మ వేసవిలా ప్రకాశవంతమైనది.

పొదగబడుతున్న వడగాలి కీర్తించబడును గాక!
వంతెన కింద ఉన్న అందమైన రాతిస్తంభాలు
ఆకుపచ్చ ఈగలు ముసిరిన పిల్లల అశుద్ధం
మరుగుతున్న సముద్రం, దానికి లేదు అంతం.

పదహారు మంది నావికులు విసుర్తున్నారు వలను
అలసట లేకుండా సీగల్ పక్షి నెమ్మదిగా ఎగుర్తున్నది
ఎడారి ఒంటరితనం నుంచి విడి గొంతులు వినిపిస్తున్నాయి
గోడ గుండా ఓ నీడ దూరిపోతున్నది.

ద్వీపాలు తమ ఎరుపు సీసం, దీపపు మసిబొగ్గుతో,
ద్వీపాలు ఎవరో జ్యూస్ దేవుడి వెన్నెముక ఎముకలతో,
ద్వీపాలు ఖాళీ చేయబడిన నౌకాస్థావరాలతో,
ద్వీపాలు తమ తాగగలిగిన నీలి అగ్ని పర్వతాలతో,

వాయువ్యపు గాలికి[68] తెరచాపను సరిచేసి
నైఋతిగాలిపై స్వారీ చేస్తూ
వాటి పొడుగూతా నురగ కప్పబడి
ముదురు నీలపు గులకరాళ్లు, హిలియోట్రొపి మొక్కలు.

Sifnos, Amorgos, Alon nisos
Tharos, Itheka, Santorini
Kos, Ios, Sikinos[69]

నిలబడి ఉన్న మిర్టొ (Myrto)[70] కీర్తించబడును గాక!
సముద్రానికెదురుగా ఉన్న రాతిగోడపై
అందమైన ఎనిమిది లేక మట్టికుండలా,
తన చేతిలో గడ్డిటోపీని పట్టుకుని ఆమె!

తెల్లగా, రంధ్రాలతో ఉన్న మధ్యాహ్నం
నిద్రలోకి పడడమనేది తేలికగా ఊర్ధ్వగామిని కాగా,
వలయాకార ఆర్కేడ్లలోపల పాతబడిన బంగరు రంగు
తాళ్లు తెగగొట్టి స్వేచ్ఛగా తిరుగుతున్న ఎర్రగుర్రం.

ప్రాచీన వృక్షకాండాల 'హెరా' దేవత[71]
విశాలమైన లారెల్ వనం, కాంతిని కబళించే
ఓ గృహం లోతుల్లో ఉన్న లంగరులా
కైరా–పెనెలొపి[72] కండెను తిప్పుతున్నట్లు

అభిముఖ తీరం నుంచి వస్తున్న పక్షులకు ఆశ్రయమిచ్చే అగాధాలు
నిమ్మచెట్టు నుంచి జారిపడిన ఆకాశం
సగం సముద్రం అడుగున వినబడే నీలి స్వరం
అప్సరసలు, మేపుల్ చెట్ల పొడుగాటి నీడ గుసగుసలు.

స్మృతి దినం[73] నాడు కీర్తింపబడదురు గాక!
పవిత్ర త్యాగమూర్తులు Cyricus and Julitta లు,
స్వర్గంలోని ధ్యానపు నూర్పిడి నేలను కాలుస్తున్న ఓ అద్భుతం
పూజారులు, పక్షులు మంత్రోచ్చారణ చేస్తున్నారు 'Ave' జయం, జయం!

జ్వాలలా రగిలే బాలికా జయం! ఆకుపచ్చని బాలికా జయం!
పశ్చాత్తాపబడని బాలికా జయం! పడవ ముందు కొన కత్తితో నీవు!

నీవు నడిచాక పదముద్రలు అదృశ్యమయ్యే మాటా జయం!
నీవు మేలుకోగానే అద్భుతాలు జనించేను నీకు జయం!

లోలోతుల స్వర్గంలో విశృంఖల విహారీ నీకు జయం!
ద్వీపాల ఒంటరి ఎడారి తనాన్ని పవిత్రం చేసే మాతా జయం!

స్వప్నాల మాతా జయం, విశాల సముద్రాల బాలికా జయం!
ఓడల లంగర్ల అధిదేవతా జయం, అయిదు నక్షత్రాల అధికారిణీ, జయం!

ప్రవహించే శిరోజాల దేవతా, జయం, గాలిని మెరిపించే దేవతా జయం!
మధుర స్వర రాగిణీ జయం, భూత నిశ్శేషినీ జయం!

పూలతోటల నెలసరి ఆచారాల అధిదేవతా, జయం!
నక్షత్రాల సర్ప వడ్డాణాన్ని[74] ధరించే దేవతా, జయం!

న్యాయదండం, కరవాలాన్ని ధరించిన బాలికా, జయం!
భవిష్యత్ ద్రష్టా, కళా తపస్వినీ నీకు జయం!

ఉప్పొంగే నేల కీర్తింపబడును గాక
గంధకం నుండి వెలువడినట్లు ఉరుము వాసన
పర్వతాల పాదాల వద్ద మృతులు
రేపటి పుష్పాలుగా వికసిస్తారు.

క్షణం సంకోచించని సహజాత న్యాయం
నాడి, ప్రాణపు తొలి ప్రార్థన
సూర్యుడి కవల, రక్తపు గడ్డ
ఐవి తీగె, శీతాకాలాల ఎత్తైన దుముకు.

స్కరాబ్ పురుగున్న రూపు కీర్తింపబడును గాక
మంచున్న ఎండలో మెరిసే పన్ను
ఏప్రిల్ నెల పసిగడ్డున్న లింగమార్పిడి
జలధార, అప్పుడు తెరచుకుంటున్నపుడు,

వీల్ బారో ఒక పక్కకు ఒరుగుతున్నది
స్వర్ణకీటకం నిప్పు పెడ్తున్నది భవిష్యత్తుకు
నీటి కనిపించని ప్రధాన ధమని దడదడ లాడుతున్నవి.
అవి తోటలను సజీవంగా ఉంచుతున్నవి.

గత స్మృతుల పుష్పాలు ఇంటి తోటలోనివి
వణుకుతున్న పూలు, వర్షపు శిశువులు
చిన్నవి, చతుష్పాదులు కాలిబాటపై
సూర్యుల మధ్య పైఎత్తున, నిద్రలో నడుస్తూ

వినయ శీలురు ఎర్రటి వివాహపు అంగులీయకాలతో
మైదానాలలో హడావుడిగా స్వారీ చేస్తున్నపుడు
స్వచ్ఛమైన నింగిని తయారు చేసినారు
ఆలోచించేవారు, కిమెరాలు లోపల ఉంచబడినవాడు

Lily, Rose, Jasmine
Violet, Lilac, Hyacinth
Carnation, Narcissus, Aster

పచ్చికపైన మేఘము ప్రస్తుతించబడును గాక!
తడి చీలమండపై బల్లిపాట

Mnisaretis[78] లోతైన చూపు

గొర్రెపిల్లది కాదు, అయినా, క్షమను ప్రసాదించినది.

గంట యొక్క స్వర్ణాన్ని రేకెత్తించే గాలి

పశ్చిమానికి పోతున్న అశ్వికుడి ఉత్థానం

మరో కనిపించని అశ్వికుడు పోతున్నాడు

రాబోయే నశించే గంట కాలాన్ని కొరత వేయడానికి.

ఓ జులై నెల రాత్రి గాలి వీచని ప్రశాంతత

మల్లెలు, పెట్టికోటులు తోటలో

నక్షత్రాల పెంపుడు జంతువు ఎక్కుతున్నది

కన్నీళ్లకు కాస్త ముందు ఆనందపు క్షణం

ఆత్మ పతనం చెందినా, ఒక్కమాటా చెప్పబడలేదు

అరెటూజా (Aretousa)[79] ఒక ఖాళీ కిటికీ

ప్రేమ,– "స్వర్గాల నుంచి దిగివచ్చి

ఊదారంగు వస్త్రాన్ని ధరించినది"[80]–

బాలికలు, భూతల స్వర్గం (Utopia) నీలిగడ్డి

బాలికలు, దారితప్పిన ప్లియడెస్ తారలు

బాలికలు, రహస్యాల పాత్రలు

అంచుల వరకు నిండినా, అడుగు లేనివి.

చీకటిలో, పదునుగా ఉన్నా అద్భుతమైనది

వెలుగులో చెక్కబడినా, చీకటిగా ఉన్నది

కాంతి గృహంలా తమపై తాము తిరుగుతూ

సూర్యుడిని మింగేవి, చంద్రుడిపై నడిచేవి.

Ersi, Myrto, Marina
Eleni, Roxani, Fotini
Anna, Alexandra, Cynthia[81]

సముద్రపు శంకువుల లోపల గుసగుసలు పొదగబడి
ఒకటి పోయింది స్వప్నంలా; Arig nota[82]
దూరపు కాంతి చెబుతున్నది. నిద్రచే
ఆశ్చర్యబడిన ముద్దులు, చెట్ల సమూహంలా

గాలి భుజించే బ్లౌజు అంగీ ముక్క
కాలిపై నాచులా మెత్తగా పీచ్ ఫలరసం,
ఊదారంగు పరిమళ భరిత యోని లవణం
పూర్ణచంద్రుడి శీతల జలం.

సుదూరపు పాట కీర్తించబడును గాక
'ఎలెని' లోతట్టు అఖాతం అలలతో ఉండగా
చంకలలో బార్బరీ అత్తిపళ్లు
భవిష్యత్తు శిథిల ప్రదేశాలు, సాలెపురుగు

పేవులలో అంతం కాని రాత్రి విధులు
నిద్రలేని గడియారం ఎందుకూ పనికి రాదు
నల్లటి శయ్య తేలేందుకు ఉపయోగిస్తుంది,
గాలాక్సీ-నీహారికల గరుకు తీరాల వెంబడి-

నావలు నిట్టనిలువుగా నల్లటి పాదాలపై
ఓడలు, హైపర్ బొరియన్ల మేకలు[83]
నౌకలు, ఉత్తర తార, నిద్ర చేతిలో పావులు.
ఓడలు, అవి Evadnes[84], Nicothoas[85],

వాయు వీచికలతో నిండుగా, ఎథొస్ హేజ్ల్స్‌తో
మడ్డివాసన, పాతకాలపు కారబ్ పరిమళం
నౌకల ముందుభాగం, చిత్రించిన సాధువుల చిత్రాలు
నిశ్చలంగానూ, మోకాళ్లపై వంగినట్లు భ్రమ, ఒకేసారి

Angelica, Polar, the Three fathers
The Intreped, The Halcyon, the Sea Lord
Maraki, in God we trust, The Annunciation

విరుచుకుపడ్తున్న అల కీర్తించబడును గాక!
అయిదు నిలువెత్తులు (fathoms) పైకి,
రాబందులు తిరిగే వేపు శిరోజాలు విరజిమ్మబడి
తుఫానులో కిటికీ తలుపులను విరగగొట్టనీ.

తానిదివరకు ఉన్నట్లే మెరీనా ఇప్పుడూ ఉన్నది
అడివి కుక్క శిరస్సుతో, భూతాలతో
మెరీనా, చంద్రవంక శృంగాలు[86]
మెరీనా ఈ ప్రపంచపు అంతిమం, విధ్వంసం.

అఖాతాలు దక్షిణ గాలికి తెరుచుకోనీ,
మేఘాల పూజారి తన మనసును మార్చుకోని
ఆ చిన్ని పేద గృహాలు ఒకదానిపై ఒకటి
మెల్లగా ఆనుకుని నిద్రలోకి పడిపోనీ!

అటుగా పోతున్న విచారవదనపు వర్షం
ఆలివ్ వృక్ష కన్య కొండ ఎక్కుతున్న దృశ్యం
అలిసిన మబ్బులతో వినబడని స్వరం
నలిపివేయబడిన చిన్ని పట్టణపు నత్త రూపం.

బాధలో ఉన్న నీవు కీర్తించబడుదువు గాక!
ఒంటరివి, ప్రారంభంలోనే కోల్పోయినావు
కత్తితో అభ్యాసం చేస్తున్న కవి
తన మూడవ చేతిలో, చెరపలేని దానిని.

అతడు మృత్యువు, అతడు జీవనం
అతడు చూడబడనివాడు, అతడు న్యాయసూత్రం

అతడు మొక్కల సరళరేఖ శరీరాన్ని కోసుకుంటూ పోయేది
అతడు కంటి కటకపు దృష్టి ఆత్మను కాల్చేది.

జలధార తర్వాత వచ్చే దాహం అతడు
శాంతి తర్వాత వచ్చే యుద్ధం అతడు

అతడు అలలను గమనించే అయాన్[87]
అతడు అగ్నిజ్వాలల, వికృత రాక్షసుల పిగ్మాలియాన్

పెదాలు మండించే కలయిక అతడు
పాతాళపు హేడెస్ పక్కన కదిలే కనిపించని సొరంగం అతడు

అతడు శిలువ వేయలేని కాముకత దొంగ
అతడు మొక్కజొన్న కంకుల చెవులను కలిపే సర్పం

అతడు చీకటి, అతడు అందమైన దోషం
అతడు కాంతి ధారల వసంత ఋతు సారాంశం.

తోడేలు నోరు కీర్తింపబడును గాక!
మానవుడిగా, అతడి దేవతలుగా మారి
ప్లాటినస్ (Platinus)[88] ఎక్కిన తొమ్మిది మెట్లు
భూకంపపు అగాధం[89] పూలతో నిండి ఉన్నది.

సీగల్ పక్షి వదిలి వెళ్లిన మెత్తటి స్పర్శ
అమాయకత్వంలా గులకరాళ్లను అంటిస్తున్నపుడు
నీ ఆత్మపై మచ్చను తెచ్చిన గీత
స్వర్గపు విచారాన్ని సంజ్ఞ చేస్తున్నది.

పాతాళలోకపు బాకాధ్వని కీర్తించబడును గాక!
దృష్టి ముందు జ్వలించే పసుపు పచ్చదనం
రగిలే కవిత్వం, మృత్యువు ప్రతిధ్వనించే గది
ఈటె మొనలున్న ఆత్మహత్య పదాలు

అంతర్గత కాంతి ముత్యాల సంధ్యలా
రూపం, పోలికలో అనంతంలా
పోతపోయని పర్వతాలు ఇస్తున్నవి
శాశ్వతత్వపు ఒకే పోలిక ఉన్న చిత్రాలను-

ప్రాచీన కాలపు శిధిలాల్లా పర్వతాల అహంభావం
బరువైన పర్వతాలు, నీరసించిన జంతువులు
ఓ దర్శనపు మునిగిన గుట్టల్లా పర్వతాలు
అన్ని చోట్లా మూయబడినా, ఇంకా నలభై దారులు.

సాధువుల మఠంలా వానజల్లుతో నింపబడినవాళ్లు
గొర్రెల పొగమంచులో దాక్కున్నారు
పశువుల కాపరుల్లా ప్రశాంతంగా నడుస్తున్నవాళ్లు
నల్ల అంగీ, తలపాగా ధరిస్తున్నారు.

Pindus, rodopi, Parnassus
Olympus, Tumphristos, Taygetus
Dirfys, Athos, Ainos[90]

తెరుచుకునే కొండల జీను కీర్తించబడును గాక!
మేఘాలలోని శాశ్వతపు నీలి రహదారి
లోయల లోలోపల తప్పుగా ఉంచిన స్వరం
బాల్యామ్‌లా పగలు తాగిన ప్రతిధ్వని.

పశ్చిమానికి లాక్కుపోతున్న ఎడ్ల శ్రమ
ఆలివ్ వృక్షాల చిక్కటి వనాలు
చెదరకుండా వ్యాపిస్తున్న పొగ
మానవుడి పనులను కనుగొని కరిగించి వేస్తున్నది.

నూనె దీపాల కదలిక ప్రస్తుతించబడును గాక!
నల్లటి నీడలు, నిండిన శిధిలాలు
నేల అడుగున వ్రాయబడిన పేజీ
హెడెస్ పాతాళంలో Liyeri[91] పాడిన పాట.

మహామహుల తెరపై చెక్కబడిన రాక్షసాకారాలు
ప్రాచీన బూరుగు వృక్షాలు, జాలరులు
శిలాహస్తపు ప్రేమపూరిత Korac
సముద్రతీరులా కానవచ్చే హెలెన్ మెడ.

మంచి కోరికతో చెట్లు తారల్లా వెలుగుతున్నాయి
మరో ప్రపంచపు సంగీత రూపక భాష
ఎల్లప్పటికీ నిలిచి ఉండే ప్రాచీన నమ్మకం
చాలా దగ్గరగా ఉన్నా అగోచరం

నేలవేపు వాటిని వంచే నీడ
వాటి జ్ఞాపకాలలో ఏదో పసుపుపచ్చ దనం
సమాధులపై ప్రాచీన నీత్యం
వారి వెలకట్టలేని విజ్ఞాన సంపద.

Olive, Pomegrante, Peach
Pine, Poplar, Plane tree
Oak, Beech, Cypress

ప్రోత్సహించబడని చెవి ప్రస్తుతించబడును గాక!
అందమైన కనులలో నెమ్మదిగా పెరగగా
చేతుల్లో చేతులు వేసుకుని పిల్లలు
మాటల్లేకుండా చూస్తున్న పిల్లలతో.

గండశిలలపై ప్రేమ పలికే నత్తి మాటలు
యుగాల విచారాన్ని ప్రసారం చేసే కాంతిగృహం
పశ్చాత్తాపాన్ని వెలిబుస్తున్నట్లు కీచురాయి
మంచులో వదిలిపెట్టబడిన ఉన్ని అంగీ.

దంతాలను చివ్వుమనిపించే పులుపు మింట్
లొంగని అధరాలు, అయినా
కనుబొమలపై క్షణకాలం మెరిసే వీడ్కోలు
అప్పుడు శాశ్వతంగా మురికి ప్రపంచం.

తుఫాను నెమ్మది బరువైన బాకా
హెరాక్లిటస్[92] తన పాడైన గొంతుతో
ఇంకొకరు, హంతకుల కనిపించని వేపు
అల్పమైన– 'ఎందుకు' –అనేదానికి జవాబు లేదు.

తిరిగివచ్చే హస్తం కీర్తించబడును గాక!
ఇప్పుడు తెలుసుకున్న భయంకర హత్య నుంచి
ఈ ప్రపంచం నిజంగా అధికమైనది
'ఇప్పటి' ఈ ప్రపంచం, ఇది 'ఎప్పటికీ'.

ఇప్పుడు మిర్టిల్ యొక్క క్రూరమృగం, ఇప్పుడు ‘మే’ నెల అరుపు
ఎల్లప్పటికీ అంతరాత్మ; ఎల్లప్పటికీ సంపూర్ణకాంతి.

ఇప్పుడు భ్రాంతి, ఇప్పుడు అనుకరణ నిద్ర
ఎప్పటికీ ఎప్పటికీ పదం, ఎప్పటికీ నక్షత్ర చుక్కాని.

ఇప్పుడు కదిలే lepidoptera మేఘం.
ఎప్పటికీ వలయ నృత్యం చేసే కాంతి ఓ రహస్యం!

ఇప్పుడు భూమి పైపొర, దాని ప్రతిపత్తి
ఎప్పటికీ ఆత్మ ఆహారం, శాశ్వతత్వం

ఇప్పుడు చంద్రుడి నయంకాని నలుపు వర్ణం
ఎప్పటికీ నీహారికల బంగరు నీలి ధగధగ.

ఇప్పుడు ప్రజల కలయిక, కృష్ణ సంఖ్య
ఎప్పటికీ న్యాయవిగ్రహం, మహానేత్రం.

ఇప్పుడు దేవతల అవమానం, ఇప్పుడు
మానవుని బూడిద, ఇప్పుడు, ఇప్పుడు శూన్యం.

ఎప్పటికీ ఈ చిన్ని ప్రపంచం, ఎంతో గొప్ప ప్రపంచం!

✧✧✧✧✧

# Notes

1. Axion Esti - 'Worthy it is' – విలువైనది ఇది. సర్వోత్కృష్టమైనది. 1) కన్యామాతను స్తుతించే స్తోత్రం బైజాంటియన్ కాలం నాటిది. 2) ఎథాస్ (Athos) పర్వతంపై ఇప్పటికీ పరివేష్ఠించి ఉన్న కన్యామాత పేరు.

2. The Genesis (ప్రారంభం) – ఈ తొలి భాగంలో ఏడు కీర్తనలు లేదా పేరాలు Free verse లో వ్రాయబడినవి చివరలో మరలవచ్చే Refrainతో నిండి ఉంటాయి. కవి Odysseus Elytis వివరణ ప్రకారం – సృష్టి రచన, మానవ యుగాలు, ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగే సంఘటనలు; కడపటకు రాత్రితో పూర్తవుతాయి. పగటి ఎదుగుదల అంతా రాత్రి వచ్చేసరికి ప్రమాద సంకేతాలతో చీకటిలో అదృశ్యమవుతుందని – ఇతర అవతార ఘటనలు కవి పెరుగుదల, జ్ఞానం, అనుభవాల్ని సూచిస్తాయి.

3. ముగ్గురు నల్లటి స్త్రీలు– The Three Fates - గ్రీకు సంప్రదాయం ప్రకారం– The Moirai (1) Clotho-spinner; (2) Lachesis (allotter), (3) Atropos (unturnable) జీవన దారాన్ని క్లాతొ వడుకుతుంది. లాఖెసిస్– దారపు పొడుగు నిర్ణయిస్తుంది. ఎట్రొపాస్ కత్తిరిస్తుంది.

4. ఏడు గొడ్డళ్లు–The Seven Axes - పరశువులు ఏడు క్రెటె–Crete-Herakleion- సరిహద్దులలో (కవి జన్మస్థానం). ఆనాటి Turkish regements - ఏడిటిని 1669 కాలం నాటి వాటిని వర్ణిస్తాయి. 1912లో కవి జన్మించినాడు. ఆ తరువాత కొద్ది సంవత్సరాలకు Crete ను Greece తో కలిపినారు. తూర్పు గోడలో ఉంచిన గొడ్డళ్లను తీసినారు. వాటిని Civic Museum లో చూడవచ్చును.

5. మహా కోట – The great tower- Herakleion రేవు పట్టణం ముఖద్వారం వద్ద ఉన్న Venetian Fortress.

6. IOS, Sikinos, Serifos, Milos - సైక్లాడ్స్ దీవులు (Cyclades).

7. Asparagus, Kale - అక్కడి మొక్కలు.

8. The Virgins mare - గొల్లభామ, ప్రార్థించే మిడత – Mantis religiosa.

9. ROES…YELTIS = Anagrams (EROS, ELYTIS… ఇలా అదే అక్షరాలతో కొత్త పదాలు–నిగూఢంగా ఉండేవి).

10. Saint Marina with the demons - సెయింట్ మెరినాకు దయ్యాలను వదిలించే శక్తి ఉందని నమ్ముతారు.

11. ఆలివ్ తోటలున్న అఖాతం– Lesbos or Mytilini

12. ఊర్ధ్వగామి–Theodores of Mytilini - కవి పూర్వీకుడు, వంశానికి మూలపురుషుడు.

13. Yera-యెరా కవి మాతృమూర్తి పూర్వీకులున్న అయిదు గ్రామాల ప్రాంతం. Lesbos అఖాతం దగ్గర.

14. నల్ల చొక్కాలు (కృష్ణవర్ణపు అంగీలు)–Neocondors- గ్రీసుపై దండెత్తిన అనేక రకాల బార్బేరియన్లు.

15. Tetractys-టెట్రాక్టిస్=1+2+3+4 చుక్కలు ఒక త్రిభుజ రూపంలో. పైథాగరస్ చిత్రం. పవిత్ర చిహ్నం.

16. The upright pillars - నిట్టనిలువు స్తంభాలు–పార్థినాన్ Parthenon, శిలాకృతులు.

17. The Passion – అభిరుచి – ఈ భాగం మూడు రకాలుగా వ్రాయబడింది. (1) పాఠములు (Reading); (2) గీతములు (Odes); (3) కీర్తనలు (Psalms) ఈ అభిరుచి అనే భాగం మరల మూడు విభాగములుగా వ్రాయబడింది.
    1. Consciousness facing Tradition - ఆచారాలు.
    2. Consciousness facing Danger - ప్రమాదాలు.
    3. Consciousness Surpassing Danger - విముక్తి.

18. Black Shirts - 1940లో గ్రీసుపై దండెత్తిన Italian Fascists.

19. Easter Eggs Cracking - గ్రీకు ఆచారం.

20,21. కీర్తన తొలి పదాలు– Hymn to Liberty by Dionysius Solomos (1798-1857)

22. The 'L' and the 'Y' - ELYTIS ను Liberty ని సూచిస్తాయి.

23. The terrible edge of your sword - Hymn to Liberty లో నుంచి ఉటంకించబడిన వాక్యం.

24. యుద్ధరంగానికి కవాతు – గ్రీకు–ఇటలీ యుద్ధంలో కవి లెఫ్టినెంట్‌గా పాల్గొన్న జ్ఞాపకం.

25. Khimara to Tepeleni - దక్షిణ అల్బేనియాలో పట్టణాలు– 1940–41లో గ్రీకులు ఆక్రమించుకున్న ప్రాంతం.

26. oi, oi mana mou - నెప్పి, దుఃఖాన్ని సూచించేవి.

27. The mule drivers - అల్బేనియా యుద్ధ సమయంలో కవి అనుభవం.

28. Delvino, Saints Saranda, Koritsa, Delvine, Sarande, Korce - అల్బేనియాలోని పట్టణాలు.

29. బిస్కట్లు-హల్వా లాంటి చౌక ఆహారం - సైనికులకిచ్చేది.

30. Zois - గ్రీకుల సాధారణ నామం. Zoi = life.

31. The five fingered sign - తెరచిన అరచేతిని కోపం, తృణీకారం, అసహ్యాలకు ప్రతీకగా ఎదుటి వాళ్లకు చూపించడం.

32. LEFTERIS=ELEFTHERIOS = Liberty = స్వేచ్ఛ. గ్రీకులు సాధారణంగా పెట్టుకునే పేరు.

33. Master Builder - మహాశిల్పి - Arta వంతెన నిర్మాణంలో బలి ఇవ్వాల్సి వచ్చినప్పుడు, వంతెన నిర్మించే శిల్పి భార్యను గోడలలో సజీవ సమాధి చేసారన్న కథ గ్రీకు జానపద గేయాలలో ప్రసిద్ధమైనది.

34. Pindos... Athos = ప్రసిద్ధికెక్కిన పర్వతాలు.

35. by his heel - ఎఖిల్లిస్ గురించి - Vulnerable point.

36. సెయింట్ కనారిస్... = గ్రీకు స్వాతంత్ర్య సమరం (1821-28)లో పాల్గొన్న నావికా సైన్యాధిపతులు - Constantine Kanaris, Andreas Miaoutis, Manto Mavroginis.

37. దేవ కన్యల చూపు, మాట - గ్రీకుల నమ్మకం ప్రకారం ఎవరైనా మనిషి, అప్సరకన్యలతో మాట్లాడితే మూగవాడవుతాడు, అందుకే మౌనంగా ఉండమని హెచ్చరిక.

38. ఉత్తరదిక్కు పక్షులు- దక్షిణ దిక్కు జంతువులు- ఇటాలియన్, జర్మన్, బల్గేరియన్ సైన్యాలు - రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో గ్రీసు దేశంపై దండెత్తినవారు. ఇటాలియన్ Bersagliei ధరించే కోడిపుంజు ఈకలను, జర్మన్ల డేగను వర్ణించడం.

39. The Great Sally - గ్రీకు ప్రజల తొలి తిరుగుబాటు ఏథెన్స్‌లో మార్చి 25, 1942 (Day of National Independence) - విద్యార్థులు, యుద్ధంలో అంగవికలులైనవారు తిరుగుబాటులో పాల్గొన్నారు.

40. With swollen foot - జర్మన్, ఇటాలియన్ సైన్యాల ఆక్రమణ, Allies Blockade వలన వచ్చిన కరువు.

41. Intelligible = అగోచరం, కనబడనిది; జ్ఞానికి గోచరమయ్యేది.

42. Lycabettus - ఏథెన్స్‌లో ఎత్తైన గుట్టప్రాంతం. Kolonake లో ధనవంతులైన గ్రీకులు, విదేశీయులు నివసించే ప్రాంతం. కవి ఉన్నది ఇక్కడే.

43. The Young Alexandrians – పతనం చెందిన యువత మోసకారి విప్లవాలకు ఆకర్షితులవుతున్నారని ఆవేదన.

44. Haggith కుమారుడు – Adonijah, son of Haggith the elder brother of Soloman. రాజ్యాధికారం కోసం ప్రయత్నించినపుడు Solomon అంటాడు– Adonijah shall die - అని మరణదండన విధిస్తాడు.

45. The vacant lot with Nettles - Athens ను జర్మన్లు ఆక్రమించి, శివార్లలో వస్తున్న Assistence Movement ను అణగదొక్కడానికి German SS తరచుగా అనుమానితులను అరెస్టుచేసి కాల్చి చంపేవాళ్లు.

46. Lefteris ఇరుగు పొరుగు – 1922లో Asia Minor నుంచి వచ్చిన శరణార్థులు. Lefteris (liberty=స్వేచ్ఛ).

47. పడగటోపీ (The man with the hood) వాడు – నాజీ సైనికులతో పాటు వచ్చి వాళ్లకు సహకరించిన గ్రీకు కుట్రదారు. తలపై ముసుగు గుర్తు పట్టడానికి వీలులేకుండా.

48. The Great foreigner - The SS Officer in Command అధికారి.

49. Mavroyeni fountain - 1777 నాటివి. Manto గృహనికి దగ్గరలో ఉన్నది. ఎగియన్ (Aegean) Paros దీవిలో Mavroyeni కుటుంబానికి చెందినవి. ఈ కుటుంబం Ottoman Empire కాలంలో ముఖ్య అధికారులుగా పాత్ర పోషించింది.

50. SELJUKS - సెల్జుక్‌లు – టర్కిష్ సంచార ప్రజలు. వీరులు.

51. CHAGANS - (Hagans) – తూర్పు నుంచి వచ్చే బర్బర జాతి ప్రజలు.

52. Dionysius Solomos - కవి.

53. Alexandros Papadiamantis - కథకుడు, నవలా రచయిత. Skeathos దీవి నివాసి. వాస్తవానికి, మార్మికతతో కూడిన విషయాలను, ద్వీపవాసుల ఆచార వ్యవహారాలను గ్రంథస్థం చేసినాడు.

54. Strike the trident - జలధారల వద్ద త్రిశూలాన్ని పట్టుకున్న డాల్ఫిన్ శిల్పం.

55. Maistros... Gragos - వాయువ్య... ఈశాన్య గాలులు.

56. The Courtyard of lambs - గ్రీకు స్వాతంత్ర్యం తరువాత 1944 నుంచి 1949 వరకు జరిగిన సంఘటనలు.

57. Purple - Deep red colour, రాజరికానికి గుర్తు.

58. Everlasting Rose - కన్యామాత మేరి.

59. Bucephalus - అలెగ్జాండర్ అశ్వం.

60. 'Philips' and 'Roberts' – పతనం చెందిన యువత. ఈ పేర్లు గ్రీకులు తక్కువగా ఇష్టపడేవి.

61. The Colors of Hymmetus - ఈ పర్వతం Athens కు 'Violet crowned city' అన్న పేరును ఇచ్చింది. అయితే ఈ రంగు శీతాకాలంలో సాయం సమయాన కొద్దిసేపు మాత్రమే కన్పిస్తుంది.

62. Sikinos - Cyclades దీవుల్లో ఒకటి.

63. Erechtheum - Athens లోని Acropolis లో ఓ దేవాలయం. స్త్రీ విగ్రహాలు స్తంభాలుగా ఉంటాయి.

64. Prince of Lilies - Herakleion Museum లో ఉన్న ప్రసిద్ధిగాంచిన Minoan Fresco.

65. The Gloria - కీర్తి.

    తొలి ప్రచురణలో ఈ భాగం To Axion Estii గా వ్రాయబడింది. నా అనువాదంలో దీనిని పోల్చడానికై ప్రాచీన Axion Estii ని ప్రార్థనాగీతంగా అనువదించాను.

66. The Mermaid's head - Mermaid madonna.

67. Maistros - Tramountana - (Maistros - వాయువ్య గాలి, Leventes- తూర్పుగాలి; Garbis - నైఋతి గాలి; Pounentes - పశ్చిమగాలి; Graigos - ఈశాన్యగాలి; Siroccos - ఆగ్నేయగాలి; Ostria - దక్షిణగాలి; Tramountana - ఉత్తరపు గాలి).

68. The Meltemi - తూరు మధ్యధరా ప్రాంతం నుంచే ఉత్తరపు గాలి.

69. Sifnos.... Sikinos = దీవులు (ఎగియన్, సైక్లాడ్ ద్వీపాలు).

70. Myrto - వేశ్య. The whore from the Sikinos.

71. Hera of the tree's ancient trunk - హెరా దేవత

భూమికి, సంతానదేవతకు, మొక్కలకు చిహ్నం.

72. Kyra-Penelope - ఒడిస్యూస్ భార్య, రైతుస్త్రీ.

73. Remembrance day - Julitta - July 15 - కవికి సంబంధించినది.

74. Serpent's belt of stars - సర్ప నక్షత్రమండలం.

75. Lily, Rose, Jasmine

76. Violet, Lilac, Hyacinth

77. Carnation, Narcissus, Aster

78. Mnisaretti - Keramikos లో బయల్పడిన సమాధి ఫలకంపై చెక్కబడిన ప్రసిద్ధ బాలిక రూపం.

79. Aretousa - 17వ శతాబ్దపు క్రెటన్ కథలో నాయిక.

80. Descending tunic - Sappho కవితలో శకలం.

81. Ersi... Cynthia - కవి జీవితంలో పాత్రలు.

82. Arignota - Sappho కవిత్వం నుంచి.

83. Hyperboreans - ఉత్తర దిక్కుకు ఆవల ఉండే శాంతి, సౌభాగ్యాలకు నిలయమైన దేశంలో ఉండే ప్రజలు. అక్కడ సంవత్సరానికొక్కసారి సూర్యుడు ఉదయించి అస్తమిస్తాడు. వాళ్ల ఒకరోజు మన సంవత్సర పరిమాణానికి సమానం.

84. Evadne - Capaneus భార్య – థెబెస్‌పై యుద్ధానికి వెళ్లిన ఏడుగురు వీరులలో Capaneus ఒకడు. 'faithful unte Death' గా జీవించిన శీలవతి.

85. Nicothoa - Aello or Aellopous - హార్పిస్ (Harpies - the Snatchers) లో ఒకరు. సముద్ర పిశాచులు – గాలులు.

86. Marina... and the demons - కవి సంబంధీకులు.

87. The Ion - యవన ప్రాంతానికి చెందినవాడు లేదా ఒక వ్యక్తి పేరు.

88. The mine steps that plotinus climbed – Enneads లో ప్లోటినస్ – తన గ్రంథాన్ని తొమ్మిది భాగాలుగా, భౌతిక స్థితి నుంచి ఆత్మ వరకు; ఆత్మ నుంచి హేతువు – కారణం వరకు, కారణం నుంచి దైవం (God) వరకు వర్ణించినాడు.

89. The Earth quakes chasm that filled with flowers. Solomos నుంచి తీసుకున్న వాక్యం.

90. Pindus... Ainos - పర్వతాలు, కొండలు.

91. Liyeri - జానపద గీతం (Liyeri ston adhi - The slender girl in Hades) పాతాళ లోకానికి వెళ్లిన ఓ బాలిక తన వాళ్లు తనకోసం ఎంత దుఃఖిస్తున్నారో చూద్దామని ఊర్ధ్వలోకానికి వస్తుంది. అక్కడ అందరూ ఎవరి ఆనందంలో వాళ్లుండి తన గురించి దాదాపు మరచిపోవడాన్ని గమనించి మరల పాతాళానికి వెళ్లిపోతుంది.

92. Heraclitus - వేదాంతి.

**This world**
**this small world the great**

## Dr. LANKA SIVA RAMA PRASAD



M.B.B.S; M.S (General Surgery);
M.Ch (Cardio Thoracic & Vascular Surgery)
FIVS (Fellow in Vascular Surgery)
Post Graduate Diplomate in Human Rights
Post Graduate Diplomate in Television Production
Web Engineer- Web Designer
Fellow of Indo- Asian Poetry Society
Founder of Writer's Corner / Srijana Lokam
Columnist - Andhra Jyothi (Nivedana)
Cell Animation Artist (Heart Animation Acadamy - Hyderabad)
Computer Animation Specialist (Pentafour- Chennai)
Founder of Waves (Warangal Aids Voluntary Educational Society)

# డాక్టర్ లంకా శివరామప్రసాద్ రచనలు

**కవిత్వం (తెలుగు)** **(Poetry) :**

1. ఆల్కెమీ
2. వానమబ్బుల కాంతిఖడ్గం
3. టీకప్పులో తుఫాను
4. తంగేటి జున్ను
5. కర్కాటకం (క్యాన్సరు) (First Poetry Book about Cancer in Telugu)
6. ఒక సరస్సు–అనేక హంసలు (First Poetry Book about Psychiatry in Telugu)
7. మరణ శాసనం – దీర్ఘ కవిత.
8. శ్రీ లలితాసహస్రనామ స్తోత్రం

**కవిత్వం (ఇంగ్లీషు)** **(Poetry) :**

1. **Shades**
2. **The Twilight Zone**

**నవలలు** **(Novels) :**

1. **In Search of Truth (English)**
2. సత్యాన్వేషణలో (తెలుగు)
3. జీనోమ్ (తెలుగు) (First Biotechnology Novel in Telugu)

**కథలు, వ్యాసాలు** **(Stories, Essays) :**

1. కత్తి అంచుపై... (First Noir Stories in Telugu)
2. ఛుప్ కె ఛుప్ కె (రహస్యభాష) (స్త్రీల వ్యాధులు)
3. అక్షరార్చన

**ఇతరాలు** **(Others) :**

1. దీప నిర్వాణగంధం (About Death)
2. స్వప్నశాస్త్రం (Dreams-1)
3. కలలు-పీడకలలు (Dreams-2)
4. సంఖ్యాశాస్త్రం (Numerology)
5. **How to be Happy**
6. డా. జయదేవ్ కార్టూన్లు
7. **Bouquet of Telugu Songs and Poems**

**అనువాదాలు** **(English to Telugu) Translations :**

1. ఇలియాడ్ (Homer) - **Iliad**
2. ఒడెస్సీ (Homer) - **Odyssey**
3. ఎపిక్ సైకిల్ (Homer) - **Epic Cycle**
4. మూడు గ్రీకు ట్రాజెడీలు - **Three Greek Tragedies**
5. ఈనీడ్ (Virgil) - **Aenied**
6. తీర్థయాత్రికుని ప్రగతి (John Bunyan) - **Pilgrims Progress**
7. పారడైజ్ లాస్ట్ & రిగైన్డ్ (John Milton) - **Paradise Lost & Paradise Regained**
8. డివైన్ కామెడీ (Dante) - **Divine Comedy**
9. ఫాస్ట్ (Goethe) - **Faust**
10. నామదేవొ ధసాల్ కవిత్వం (NamDeo Dhasal) Poetry
11. ప్రపంచ ప్రసిద్ధ కథలు (World Famous Stories)
12. విలియం బ్లేక్ కవిత్వం (William Blake Poetry)
13. రసధుని (Russian Poetry)
14. జలపాతం (అష్టాదశ ఆంగ్ల కవుల కవిత్వం) (18 English Poets)
15. క్రీస్తు అద్భుతగీతాలు (The Wonderful Poems on Christ)
16. క్రీస్తు నడచిన దారి (The Path of Christ)
17. మస్నవి 1 - 6 (మౌలానా జలాలుద్దీన్ రూమి) - **Masnavi**
18. పక్షుల సభ (ఫరీదుద్దీన్ అత్తర్) - **Conference of Birds**
19. శిలప్పదికారం (తమిళ సాహిత్యం) - **Silappadikaram**
20. మణిమేఖల (తమిళ సాహిత్యం) - **Manimekhala**
21. తమిళ సరస్వతి అందెల రవళి (తమిళ సాహిత్యం) - **Sangam Poetry**
22. డబ్బు-మని-షి - **Money Poetry**
23. శాంతి యుద్ధం - **War-Peace Poetry**

24. ఎమిలి డికెన్‌సన్ కవిత్వం 1-5 (తెలుగులో)
25. సౌగంధిక (కవిత్వం)
26. తూర్పు-పడమర (కవిత్వం) (Master Poems in English)
27. ప్రేమ కురిసిన వేళలో... (కవిత్వం) (Master Poems in English)
28. వాళ్లు ముగ్గురు (కవిత్వం) (Master Poems in English)
29. అలనాటి కొత్తగాలి (కవిత్వం) (Master Poems in English)
30. మంచు తుఫాను (కవిత్వం) (Master Poems in English)

**అనువాదాలు** (తెలుగు మరియు ఇతర భాషల్నుంచి ఇంగ్లీషులోకి) **Translations :**

1. **Modern Bhagavad Geeta** (Poetry) (Vyasa)
2. **Soundarya Lahari** (Poetry) (Sankaracharya)
3. **Bhagavatam** (Poetry) (Potana)
4. **Samparayam** (Poetry) (Suprasanna)
5. **The Tree of Fire** (Poetry) (Anumandla Bhoomaiah)
6. **The Pool of Blood** (Novel) (Ampasayya Naveen)
7. **The Poems of Kuppam** (Poetry) (Seeta Ram)
8. **The Broken Grammar** (Poetry) (T.W. Sudhakar)
9. **We need a language** (Poetry) (T.W. Sudhakar)
10. **This is No Streaking** (Stories) (K.K. Menon)
11. **The Voice of Telangana** (Poetry) (Madiraju Ranga Rao)
12. **Satarupa** (Poetry) (A.K. Khanna)
13. **Fire & Ice** (Poetry) (Rama Chandramouli)
14. **హిందీ నుంచి తెలుగులోకి - మధుశాల (హరివంశరాయ్ బచ్చన్)**

**శతకాలు (Poetry) :**

1. **కుయ్యోమొర్రో శతకం**
2. **భైరవ శతకం**
3. **కాయగూర శతకం**
4. **అయ్యబాబోయ్ శతకం**

**త్వరలో (Poetry) :**

1. **దైవమార్గం (మహమ్మదీయ మతం)** (Poetry)
2. **సెలయేరు** (Master Poems - English to Telugu)
3. **ఎండా-వానా** (కవిత్వం) (Master Poems in English)

4. **పిల్లనగ్రోవి పిలుపు** (కవిత్వం) (Master Poems in English)
5. **నాలుగు దిక్కులు** (కవిత్వం) (Master Poems in English)
6. **అల్లంత దూరాన ఆ పాట వినవచ్చె** (కవిత్వం) (Master Poems in English)
7. **దివ్య వస్త్రాల కోసం** (కవిత్వం) (Master Poems in English)
8. **ఆమని** (కవిత్వం) (Master Poems in English)
9. **ఒక మధుశాల** (కవిత్వం) (Master Poems in English)
10. **కొత్త దీపాలు** (కవిత్వం) (Master Poems in English)
11. **మరుభూమి** (కవిత్వం) (Master Poems in English)
12. Odysseus Elytis '**The Axion Esti**' **Worthy it is - ఇది విలువైనది.**
13. Frederico Garfcia Lorca "**Love & Death**" - **ప్రేమ – మృత్యువు**
14. **పదివేల పంక్తులు (ప్రపంచశాంతి కోసం) ఎడ్విన్ కార్డివిల్లా (Part-I)**
15. Bees Need No Invitation When Flowers Bloom...
16. **పాబ్లో నెరుడా కవిత్వం-1**
17. **కథలు - కాకరకాయలు**
18. **ఇనాన్నా (తొలి ప్రేమదేవత-స్వర్గ భూలోకాల రాణి)**

ప్రపంచ సాహిత్యం-46



# ODYSSEUS ELYTIS

# THE AXION ESTI

*Translated and annotated*

**Edmund Keeley and George Savidis**

# WORTHY IT IS

# ఇది విలువైనది

గ్రీకు సాహిత్యంలో Romantic Modernism కు చెందిన ముఖ్య కవులలో ఒకడిగా
పేరుపొందిన Odysseus Elytis హెరాక్లియాన్, క్రెట నగరంలో జన్మించాడు.
ఏథెన్స్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం చదివినాడు.
1935లో అతడి మొదటి కవిత New Letters జర్నల్‌లో ప్రచురితమైంది.
గ్రీకు సాహిత్యంలో 'కొత్త గొంతు'గా అతడి కవిత్వం ప్రశంసలు పొందింది.
1979లో నోబెల్ బహుమతి వచ్చింది.
The Axion Esti (Worthy it is, It is truly meet) విలువైనది -
ఇతడి రచనలలో ప్రముఖ స్థానాన్ని పొందినది.
The Axion Esti - ఇంగ్లీషులోకి అనువదించినవాడు Edmund Keeley
ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు ప్రొఫెసర్. బహుగ్రంథ రచయిత, అనువాదకుడు
అద్భుతమైన మార్మిక కవిత్వంతో, సర్రియలిజపు పోకడలతో పాఠకులను కట్టిపడేసి మరో లోకంలోకి
తీసుకుపోయే ఈ అలౌకిక గ్రంథాన్ని పాఠకులు ఆదరిస్తారని సృజనలోకం విశ్వసిస్తున్నది.

## డాక్టర్ లంకా శివరామప్రసాద్